

16వ పేజీలో...

## ఉత్సవాల ఏర్పాట్లలో వేగం పెంచాలి

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత

పనులలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలి

పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాచలం, ప్రభాతవార్త

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 25, మార్చి 2026 16 పేజీలు



# ప్రతి చోటా.. కాలం చెల్లిన సీసాలే

కొన్నింటిపై అసలు తేదీలే లేవు

2వ పేజీలో...

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

పట్టించుకోని ప్రభుత్వం

మామిడి సంబంధిత పానీయాలు మరీ ప్రమాదం

మాకేం సంబంధం లేదంటున్న రిటైల్ వర్తకులు

ఆందోళనకర పరిస్థితుల్లో "ఆఫర్" స్కీంలు

## కూల్‌డ్రింక్స్ వ్యాపారుల దాష్టీకం

**అశ్వారావుపేట, అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త :** కాలం చెల్లిన శీతలపానియాల దొంగ వ్యాపారం హద్దులు దాటింది. సోమవారం ఊట్లపల్లి సంఘటనతో భాగోతమంతా వీధిన పడింది. ఏ దుకాణంలో చూసినా ఇదే ఆందోళనకర పరిస్థితులు దాపురించాయి. మా ప్రభాతవార్త ప్రతినిధుల బృందం మండలంలోని కొన్ని ప్రాంతాల రిటైల్ షాపుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన డ్రింక్ బాటిళ్ళను పరిశీలించినప్పుడు మన నాగరిక సమాజం ఎంతటి ప్రమాదంలో ఉందో తెలిసింది.

అనేక బ్రాండ్ల సీసాల తేదీలు దాటిపోయి గరిష్ఠంగా ఆరు మాసాలు కూడా కావస్తున్న భయంకర వాస్తవం బయటపడింది. ఇన్నినెల్లు డేట్ఎక్స్‌పయిర్ అయ్యాక వీటిని మీరెలా అమ్ముతారని చిన్న వ్యాపారుల్ని ప్రశ్నిస్తే వారిచ్చిన సమాధానమేమంటే.."అశ్వారావుపేట డీలర్ వ్యానుల్లో తీసుకొచ్చి దింపేస్తాడు.,ప్రతీ దాన్నీ మేమూ చూడటంలేదు.,వినియోగదారులు అంతకన్నా పట్టించుకోవడం లేదు". ఇదీ వాళ్ళు చెబుతున్నది. పెద్దఎత్తున సరుకుని మండలంలోని చుట్టుపక్కల అన్ని ప్రాంతాలకూ సరఫరా చేసేస్తారు. అనధికారిక లెక్కల ప్రకారం 1000కి పైగా నడుస్తున్న దుకాణాల్లో రోజుకి రూ.20లక్షలు





# బూర్గంపహాడ్‌లో అడ్మిషన్ల దందా

విద్యార్థులే లక్ష్యంగా కార్పొరేట్ వేట!

కమిషన్ల కోసం పీఆర్‌వోల ప్రదక్షిణలు

టీచర్లపై అడ్మిషన్ల టార్గెట్లు

విద్యాశాఖ సీరియస్!

2వ పేజీలో...

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

విద్యా సంవత్సరం ఇంకా ముగియకముందే బూర్గంపహాడ్ మండలంలో అడ్మిషన్ల సందడి మొదలైంది. అయితే ఇది విద్యాబోధన గురించి కాక, అడ్మిషన్ల ఖఅమ్మకంకొనుగోలుఖ వ్యవ హారంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాల్వంచ, కొత్తగూడెం, భద్రాచలం వంటి ప్రాంతాల నుండి సుదూర ప్రాంతాల వారు సైతం కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు గ్రామాల్లో తిష్టవేసి,



2వ పేజీలో...

సీతారామా కాలువ కట్టలపై..

# కథానాయకులు

ఇరిగేషన్ కాలువ నిర్మించిందిఇసుక రవాణా కా....

న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న రైతులు

ఇరిగేషన్ కాలువ కరకట్టలు ఇరిగిపోనున్నాయా.....!

తాత్కాలిక అనుమతులతో శాశ్వత రహదారులా.....!

ఇరిగేషన్ కరకట్టల ధ్వంసానికి కారుకులెవ్వరు....?

వే బ్రిడ్జి దగ్గర మిగులు ఇసుక ఎటు తరలుతుంది...?

గోదావరిలో పోసిన రహదారులకు గ్రావెల్ అనుమతులు ఎక్కడ.....?

అశ్వాపురం ప్రభాతవార్త

అశ్వాపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయల వ్యయంతో, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని



2వ పేజీలో...

# మావోయిస్టు అగ్రనేత పాపారావు లొంగుబాటు.!



2వ పేజీలో...

లొంగిపోయిన వారిలో డివిసిఎం కమిటి సభ్యుడు ప్రకాష్ తోపాటు మరో 17 మంది సభ్యులు

వీరిలో ఏడుగురు మహిళలు

చర్ల, మార్చి 24, (ప్రభాతవార్త)

ఆపరేషన్ కగార్ గడువుకు వారం రోజులు ఉండగా చత్తీస్‌గఢ్ లోని దండకారణ్యంలో విశృత సెర్చ్

## ప్రతీ చోటా కాలం చెల్లిన సీసాలే

### మొదటి పేజీ తరువాయి..

దాటిన విలువైన కూల్‌డ్రింక్ వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తుండగా.,ఇది ఖచ్చితం కాకపోయినా.,కొంచెం అటు ఇటుగా పెద్ద మొత్తంలోనే ఉంటుందనేది నిజం. ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. నియంత్రించాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఎక్కడ నిద్రపోతున్నారో ఎవరికీ తెలియదు. అసలు వాళ్ళు ఉన్నట్లా దేశం విడిచి పోయినట్లా అనే విమర్శలు సహజంగానే వినిపిస్తాయి. ఎందుకంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా తయారయిందంటే గరిష్టంగా 6 మాసాల క్రితమే తేదీలు పూర్తయిన అనేక బ్రాండ్‌ల పానియాలు నిర్విఘ్నంగా అమ్ముడుపోతున్నాయి. పెద్దఎత్తున నిల్వఉం చబడిన స్టాక్‌లో ఎక్కడో ఒకటో రెండో బాటిళ్ళు డేట్ఎక్స్‌పయిర్ అయ్యాయంటే ఇలాంటిది సాధారణమే అనుకోవచ్చు. కానీ 40శాతానికి పైగా ఈవిధంగా కనిపిస్తున్నదంటే వీళ్లని ఏమనాలి. వాళ్ళ వ్యాపారం వాళ్ళకి అయిపోతే చాలా..,ప్రజల ఆరోగ్యంతో పనిలేదా. మరీ ఇంత స్వార్థమా.

**ఆఫర్లతో ఆరోగ్యాలకు ముప్పు**

డేట్ఎక్స్‌పయిర్ అయిన శీతలపానియాలను ప్రజలకు అంటగట్టేందుకు "ఆఫర్ల" స్కీం నడుపుతున్నారట. డేట్ సక్రమంగా ఉండే ఒక బాటిల్ కొంటే పనికిమాలింది ఫ్రీ. ఆ పాపాన్ని ఆ రిటైల్ వ్యాపారులు నెత్తికెత్తుకుని విక్రయాలు సాగిస్తారు. ఏదోవిధంగా సమాజం మీదకి తోసేసేందుకు మధ్యపెట్టి డీలర్లిలా వబ్బం గడుపుకుంటున్నారన్నమాట. అంటే తమవద్ద నిల్వఉన్న సరుకు పనికిరానిదని తెలిసే ఇంతటి దారుణానికొడిగడుతున్నారు. ఇంకో ఆశ్చర్యకర విషయం ఏమంటే.,డీలర్ గోదాంలో కొత్త సరుకుని తీసుకుంటున్నప్పుడు దానికింద అప్పటికే నిల్వఉంచిన బాటిళ్ళ ఎక్స్‌పయిర్ తేదీలను కనీసం పరిశీలించకుండా వాటిపైనే కొత్త స్టాక్‌ని అడ్డగోలుగా దింపేస్తున్నారని తెలుస్తున్నది. ఈకారణంగా బయటి మార్కెట్‌కి సరుకుని సరఫరా చేసేప్పుడు ఏది ఏమిటో తెలిసే అవకాశం లేదు. నిజానికి ఇలా చేయకూడదని నిబంధనలున్నాయి. కొత్త స్టాక్ వచ్చి చేరుతున్నప్పుడల్లా పాత సరుకుని పరిశీలించి దాన్ని వేరుగా పెట్టుకుని బాధ్యతగా ఆర్గనైజ్ చేయాల్సి ఉంటుంది. ఇక్కడ ఇలాంటి పట్టింపులేవీ లేదు. తాగేది ప్రజలే కదా. పోతే వాళ్ళేపోతారు మనకేంటి అనే నిర్లక్ష్య ధోరణి వ్యాపారుల్లో కనిపిస్తున్నది. కొన్ని సీసాల మీదయితే అసలు తయారీ వివరాలే ఉండటంలేదు. పనిగట్టుకుని మరీ తుడిపేస్తున్నారనే తీవ్ర ఆరోపణలూ లేకపోలేదు. ఇందుకోసం ప్రత్యేక కూలీలను పెడుతున్నారని ప్రచారం జరుగుతున్నది. లేకపోతే మాన్యుఫ్యాక్చర్ తేదీలు ఎందుకుండవు. ఏమైపోతాయి..,ఫ్రిజ్‌లో పెట్టేస్తే కూలింగ్‌కి చెరిగిపోతాయా ఏమిటి. సమాజంలో ఈ వ్యాపారం చాలా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నది. మామిడి సంబంధిత రసాలైతే ఇచ్చిన తేదీకి ఒక్కరోజు గడువుదాటినా విషతుల్య మౌతుందని నిపుణులు చెబుతున్నారు. ఇతర పానియాలైతే రంగు రుచి మారడం.,ఫంగస్ చేరడం వంటి మార్పులు కనిపిస్తాయని, ఇలాంటి వాటిని సేవించడం వల్ల స్లోపాయిజన్‌గా రూపాంతరం చెందుతుందని.,అందుకనే జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఫుడ్‌సేఫ్టీకి అంతగా ఆరాటపడింది. ఆస్థాయిలో ఎన్ని కఠిన నిబంధనలు పెట్టారో ఇంతకుముందు వార్తల్లో వివరించాం. మరి ఇంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ.,ఫుడ్‌ఇన్స్పెక్టర్లు ఎందుకు చేతులు ముడుచుక్కూర్చున్నారో అన్నీ అనుమానాలే. రేపటి సంచికలో మరిన్ని ఆసక్తికర అధ్యయనాలను అందించడం జరుగుతుంది.

## సీతారామా కాలువ కట్టలపై కథానాయకులు...

### మొదటి పేజీ తరువాయి..

లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆరంభంలోనే ఇరిగేషన్ కాలువ కరకట్టలు ఇరిగిపోనున్నాయా అనే సందేహం రైతుల్లో వ్యక్తం అవుతుంది. భారీగా అధిక బరువుతో రోజుకు వందల లారీలలో ఈ ఇరిగేషన్ కాలువ కరకట్టల మీదుగా ఇసుక రవాణా జరుపుతూ కరకట్టలపై కథానాయకులు రాజ్యమేలుతున్నారు. గోదావరి నది దగ్గర ఒడ్డు మీద నుండి మొదలై సీతారామ ప్రాజెక్టు "0" పాయింట్ మీదుగా గొల్లగూడెం లో సంబంధిత రైజింగ్ కాంట్రాక్టర్ ఏర్పాటుచేసిన వే బ్రిడ్జి దగ్గర దాకా సుమారు 12 కిలోమీటర్లు ఈ కాలువ కట్టమీదుగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ భారీ వాహనాల రాకపోకలతో కరకట్ట కృంగిపోయి భారీగా ధ్వంసానికి గురవుతుంది. ఈ విషయం బయటకు పోకుండా సంబంధిత ఇసుక రైసింగ్ కాంట్రాక్టర్ రాత్రికి రాత్రి పక్కనే ఉన్న సీతారామ కెనాల్ మట్టిని ఆ రహదారిపై పోసి "పైన పటారం లోన లొటారం" అన్నట్లుగా లెవెల్ చేస్తున్నారు.వారి ఇసుక లారీలు పోవడానికి తాత్కాలికమైన మరమ్మత్తులు చేస్తున్నారు. ఇసుక రవాణా కోసం టీజీఎండీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు 2025 నవంబర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 4 పినపాక హెడ్ కోటర్స్ మణుగూరు వారికి వారు ఉపయోగించే ఎస్ఆర్ ఎల్ పి, ఎస్ ఎస్ ఎం టి ఇన్స్పెక్షన్ రోడ్డును ఇసుక రవాణా చేయడానికి తాత్కాలికంగా వాడుకుంటామని దరఖాస్తు చేయడంతో సంబంధిత అధికారులు ఇట్టి దానికి తాత్కాలికమైన అనుమతులు మంజూరు చేశారు. ఈ అనుమతి వివరాలు ఏమిటంటే నీటిలో మునిగిన ప్రాంతాల్లోని ఇసుకను తొలగించే డీసిల్టేషన్ పనులు జరుగుతున్నాయి, ప్రస్తుతం ఇసుక రవాణా కోసం ఇటీవల భారీ వర్షాల కారణంగా శాశ్వత రహదారి ధ్వంసం అయింది తాత్కాలికంగా ఈ రహదారిపై అనుమతి ఇవ్వగలరు అని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరారు.ఈ అనుమతి తాత్కాలికంగా ఇన్స్పెక్షన్ రోడ్డు మీదుగా కాలువ దాటే మార్గం ద్వారా మాత్రమే సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు కోరినట్లు అనుమతి లభించింది. కానీ అక్కడనుండి 12 కిలోమీటర్లు ఇరిగేషన్ కరకట్ట మీద నుంచి ఇసుక రవాణా కోసం రాజమార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు నాలుగు నెలలు ముగుస్తున్న ఇంతవరకు శాశ్వత రహదారిని ఏర్పాటు చేయకపోగా ఇదే తాత్కాలిక రహదారిని ఇసుక రవాణా కోసం వాడటంలో అంతర్యం ఏమిటి అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ధనంతో రైతుల సాగునీటి కోసం నిర్మించిన సీతారామ లెఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కరకట్టలు ధ్వంసం అయితే ఇట్టి సంఘటనలకు కారకులెవరు దానికి సంబంధించిన అధికారులు ఎవరు అని రైతులలో సందేహం రేకెత్తుతుంది. వేలకోట్ల రూపాయలు పెట్టి నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఇసుక రవాణా కోసమా అని వారు అభిప్రాయపడుతున్నారు. ఇదే క్రమంలో లోడింగ్ పాయింట్ వద్ద లారీలకు ఇసుకను అధికంగా లోడింగ్ చేసి వే బ్రిడ్జి వద్ద ఆ ఇసుకను లారీ నుండి తొలగిస్తున్నారు. నిబంధనల ప్రకారం లారీలకు ఇసుక తూకం వేసి తరలిస్తున్నారు. ఇదే క్రమంలో వే బ్రిడ్జి వద్ద మిగులు ఇసుక ఎటు తరలుతుంది, అక్రమ మార్గానికి ఇదే రాజమార్గం అయిందా అనే సందేహం కూడా కలదు. వేలకోట్ల రూపాయలతో రైతుల సాగునీటి కోసం నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కరకట్టల మీదుగా చేస్తున్న ఇసుక రవాణా తో భవిష్యత్తులో ఏర్పడే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాంతీయ రైతులు ఈ అక్రమ రవాణాపై న్యాయస్థానాన్ని ఆశ్రయించటానికి సిద్ధమవుతున్నారు.. సీతారామ ప్రాజెక్టు కాలువ మట్టి గోదావరిలో రహదారులు పోయటానికి ఎలా ఉపయోగపడుతుంది. దీనికి ఏ విధమైన అనుమతులు ఉన్నాయి అనే కోణంలో కూడా ప్రజలు ఆలోచిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులను ప్రభాతవార్త చరవాణిలో సంప్రదించినప్పుడు ఎటువంటి శాశ్వతమైన అనుమతులు లేవని మొదలుపెట్టి నప్పుడు ఇచ్చిన తాత్కాలికమైన అనుమతులే ఉన్నాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. మరి అక్రమ రవాణాలను అడ్డుకునేది ఎవరు, అంతా ఇసుకసురుల రాజ్యమేనా అనేది తేలాలి. శాశ్వతమైన రవాణా మార్గం అనుమతి లేనప్పుడు తాత్కాలికమైన అనుమతి నే ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న ఇసుక మాఫియా శాశ్వత రాజమార్గంగా ఏర్పరచుకుండా అనేది తేలాల్సి ఉంది.




## శ్రీ రామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి పటిష్టమైన చర్యలు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి**

**బందోబస్తుకు 2000 మంది పోలీసులు ప్రత్యేక క్యూఆర్ కోడ్ : ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 24 ప్రభాతవార్త**

ఈ నెల 27,28 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి,పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు, కళ్యాణ మంటపం, సెక్టార్లు, లడ్డూ, తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక క్యూఆర్ కోడ్ ను, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ లింకు ద్వారా రామనవమి, పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు.అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ , పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మావోయిస్టు అగ్రనేత పాపారావు లొంగుబాటు.!

### మొదటి పేజీ తరువాయి..





ఆపరేషన్ కొనసాగుతుంది.ఇప్పటికే అనేక మంది మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోగా మిగిలిన మావోయిస్టు అగ్రనేతల కోసం వెతుకులాటను మరింత ఉధృతం చేసారు.గడువులోగా లొంగిపోతే క్షమాభిక్ష లేదంటే ఎన్ కౌంటర్ అన్న నినాదంతో అడవులను జల్లెడ పడుతున్న క్రమంలో మారో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు పాపారావు ఆలియాస్ ( సున్నం చంద్రయ్య ) మంగు దాద ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు.పాపారావు లొంగుబాటు కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఇంటిలిజెన్సీ వర్గాలు మధ్యవర్తుల ద్వారా విశేష కృషిచేసారు.ఈ క్రమంలో పాపారావు లొంగుబాటుకు తీసుకున్న చర్యలు సఫలీకృతం అయ్యాయి.ఆయనతోపాటు మరో మరో 17 మంది లొంగిపోయారు.వీరిలో డివిసిఎం ప్రకాష్ ( మడివి అనీల్ ) ఉన్నారు.లొంగిపోయిన వారిలో 7గురు మహిళలు ఉన్నారు.పాపారావు స్వస్థలం సుకుమా జిల్లా కిష్టారం పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుట్టపాడు గ్రామంగా తెలిసింది.పుట్టపాడు గ్రామం ఒకప్పుడు మావోయిస్టుకు కంచుకోట.

మావోయిస్టుల లొంగుబాటు పై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఒక కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి, హోం మంత్రిల దృఢ సంకల్పం వల్ల దేశంలో నక్సలిజంపై పోరాటం తీవ్రమైందని దాని ప్రభావాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. నక్సలిజం నిర్మూలనకు గడువు ఇప్పుడు చాలా దగ్గర పడిందని సీఎం సాయి పేర్కొన్నారు అందువల్ల పాపారావు వంటి ప్రముఖ నక్సలైట్ కమాండర్లు లొంగిపోవడం ఒక సానుకూల సంకేతమని ఇది నక్సల్స్ వ్యతిరేక కార్యక్రమం విజయాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.భద్రత బలగాలు తమ చివరి యుద్ధంలో "పాపారావు" కోసం ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్ చేపడుతూనే లొంగుబాటు ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే అన్నారు. కాగా పాపారావుపై రూ.25 లక్షల రూపాయల రివార్డు ఉంది. "పాపారావు" బృందం ఏకే !!47లు ఎస్ ఎల్ ఆర్ లు భారీ సంఖ్యలోని ఆయుధాలతో జగదల్పూర్ చేరుకోనున్నారు. ఆయన లొంగుబాటులో పోలీసులను ఉన్నతాధికారులు అధికారికంగా నేడో రేపో చూపనున్నారు.

# గ్రామస్తులను నిరాశపరిచిన పిండిప్రోలు పశువుల వారపు సంత వేలంపాట.

### గతం కంటే తక్కువగా సంతను దక్కించుకున్న కంచర్ల వెంకన్న.

తిరుమలాయపాలెం, మార్చి 24 (ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు పశువుల సంత వేలం పాట మంగళవారం గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త అధ్యక్షతన, జిల్లా పంచాయతీ అధికారి టి రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సంతలో పశువులు, కూరగాయలు, వ్యవసాయ ఉత్పత్తులు,



నిత్యావసర వస్తువుల అమ్మకాలు జరుపుతుంటారు. ఈ సంత చుట్టుపక్కల గ్రామాలలోని సంతలతో పోలిస్తే ఎంతో ప్రాముఖ్యత కలిగినది. అయితే ఈ సంత వేలం గ్రామస్తులను నిరాశపరిచింది. గతంలో రూ.30 లక్షల.30 వేల వరకు వెళ్లిన ఈ వేలం ఈసారి రూ.29 లక్షల60 వేల వరకు మాత్రమే పలికింది.గతం కంటే రూ.70వేలు తక్కువగా పలకడంతో గ్రామస్తులు నిరాశ చెందారు. అధికారులు అత్యంత పారదర్శకంగా నిర్వహించిన ఈ సంత వేలం పాటలో గ్రామస్తులతో పాటు 45 మంది ఆశవాహులు పోటీ పడ్డారు. ఉత్సాహంగా సాగిన ఈ వేలంలో చివరగా నర్సంపేట గ్రామానికి చెందిన కంచర్ల వెంకన్న రూ.29 లక్షల 60వేలకు ఈ సంత నిర్వహణను దక్కించుకున్నారు. గత ఏడాది ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి రూ.30లక్షల 30వేలకు దక్కించుకోవడం గమనార్హం.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ ఎంపిఓ ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ చామకూరి రాజు, కార్యదర్శులు, రమేష్, కోటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి.

### ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు.

తిరుమలాయపాలెం, మార్చి 24(ప్రభాత వార్త)

ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సుబ్లేడు, బీరోలు, పిండిప్రోలు, తిరుమలాయపాలెం గ్రామ పంచాయతీల పాలకవర్గం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు డ్రగ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ టీం సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ అనే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని, ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు. చదువుకునే వయస్సులో యువత చెడు అలవాట్లకు బానిసలవకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎంఈఓ శ్రీనివాసరావు, ఏవో సీతారామ్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై సాయిబాబా, ఫారెస్ట్ ఆఫీసర్ రామారావు, మండల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్. కృపా ఉష శ్రీ, సుబ్లేడు వైద్యశాల డాక్టర్. వసుంధర, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయితీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ సెక్రటరీ లు, ఆశా కార్యకర్తలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.






# డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

పోలీస్ కమిషనర్(డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్దాల నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమం ముదిగొండ మండలం మేడేపల్లి నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన పెంచి జిల్లాను



మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కి బానిసలూ కాకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్ వినియోగం ఫ్యాషన్ గా మారిపోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ముఖ్యంగా యువత విద్యపై దృష్టి కేంద్రీకరించాలని, డ్రగ్స్ వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా గంజాయి, గ్రామాల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి సమాచారం తెలిస్తే తక్షణమే 1908 లేదా పోలీస్ వారికి తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి, నార్కోటిక్ ఏసీపీ సోమనాథం, ఎస్సై సంతోష్,సామినేని వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు, చెరుకుపల్లి జగన్నాథం సర్పంచ్ మేడిపల్లి, తోట వెంకటేశ్వర్లు సర్పంచ్ కట్టుకూరు, కందుల బాలచందర్ వెంకటాపురం సర్పంచ్, పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడమే లక్ష్యం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడం, డ్రగ్స్ బారిన పడిన వ్యక్తిని విముక్తి కలిగించడమే లక్ష ్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ శాఖ, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్ రావుల, దీనీవీ సిధార్ద్ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీచౌక్ సెంటర్ లో గోల్డ్ మార్చంట్ అసోసియేషన్, స్థానిక ప్రజలకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, డ్రగ్స్ ను విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా వెంటనే పోలీసులకు, 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.డ్రగ్స్ తో యువతను చెడు మార్గంలోకి మళ్లించి, వారి భవిష్యత్తును నాశనం చేస్తాయని,ఈ వ్యసనం వల్ల నేరాలు, సామాజిక అశాంతి పెరిగి, సమాజ ప్రగతి కుంటుపడుతుందన్నారు.కార్యక్రమంలో యంఇవో శైలజ లక్షి ్మ పాల్గొన్నారు.

# జన గణన కొరకు ఎన్యుమరేటర్లను పారదర్శకంగా నియమించాలి

### యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు

కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:

జన గణన కొరకు ఎన్యూమరేటర్లను పార దర్శకంగా నియమించాలని యుటిఎఫ్ కామేపల్లి మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు కోరారు.ఈ మేరకు మంగళ వారం తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ను కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు.జన గణన లో ఎన్యుమరేటర్లను నియ మించడంలో నిబంధనలను పాటించి సీనియర్లను సూపర్ వైజర్ గా,ఆ గ్రామ పంచాయతీ పరిధి లోని టీచర్స్ ను ఎ న్యూమరేటర్ లు గా నియమించాలని వారు కోరారు.




# మాదకద్రవ్యాలు కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తాయి :

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు ఒక్కరి జీవితాన్ని కాదు కుటుంబ వ్యవస్థను, సామాజిక భద్రతను పూర్తిగా ఛిన్నాభిన్నం చేసే అత్యంత ప్రమాదకరమైన వినాశన శక్తి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీసు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ లో ఏర్పాటు మాదకద్రవ్యాల దుర్వినియోగం, దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమంలో పోలీస్



కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ నాగేందర్ రెడ్డి, నగర మేయర్ నీరజ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో మాదకద్రవ్యాల అణచివేయడంలో కలిసికట్టుగా ముందుకు రావాలని అన్నారు. మాదకద్రవ్యాల రవాణా కాకముందే మేల్కొని డ్రగ్స్ ను విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా వెంటనే పోలీసులకు, 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.విద్యార్థుల జీవితాల్లో డ్రగ్స్ ఎలా ప్రభావితం చేస్తాయో చెప్పి వాటికి దూరంగా ఉండాలని, విద్యాసంస్థల్లోకి అటువంటి ప్రభావం పడకుండా చూడాలన్నారు.మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పాఠశాల/కళాశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు ఆసక్తి పెంచే విధంగా ప్రోత్సహించాలని, ఇందుకోసం విద్యాశాఖ క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష ్యంగా ముందుకు సాగాలన్నారు.మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. డ్రగ్స్ కు బానిసలైతే డిఅడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు.రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు. సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ విజేత, విద్యశాఖ సిఇవో ప్రవీణ్ కుమార్, ఆటో యూనియన్,యువత, నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ మెడలోంచి చైన్ స్నాచ్

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త



స్థానిక గుట్టల బజార్ ఏరియాలో రాధాకృష్ణ హాస్పిటల్ దగ్గరలో మంగళవారం ఒక వృద్ధ మహిళ ఇంటి ముందు ఒంటరిగా కూర్చుని ఉండగా ఈ ఫోటోలలో కనిపిస్తున్న వ్యక్తి హోండా షైన్ మోటార్ సైకిల్ పై వచ్చి, మెడలోని మూడు తులాల బంగారు గొలుసు లాక్కొని వెళ్లడం జరిగింది, చైన్ స్నాచర్ ఫోటోలు సీసీ కెమెరాలో చిక్కాయి.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ వార్డులో సర్పంచ్ మంద నాగరాజు ఉప సర్పంచ్ గుండె వెంకన్నల ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీని సమిష్టిగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని అన్నారు. ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి చేరే విధంగా కృషి చేస్తామని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సహకారంతో గ్రామంలో



మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేపిస్తామని అన్నారు.




## రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగింపు

**- కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం పోంకాటం**

**సారపాక, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. 13వ వేతన ఒప్పందంలో ఉన్న పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించాలని, అలాగే 14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతోనే చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష కార్యక్రమం కొనసాగుతోంది. రెండవ రోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో కాటం శ్రీనివాసరెడ్డి, తాటిపూడి ఆనంద్, ఆకిని స్వర్వేరరావు, పగడాల మల్లేష్ రెడ్డి, ఈతకోటి జాన్సన్, బత్తుల గోపాలరావు తదితరులు పాల్గొని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు, ఐటీసీ బీఆర్టీయూ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, ఐటీసీ బీఆర్టీయూ జనరల్ సెక్రటరీ షేక్ అజీమ్, బీఆర్టీయూ నాయకులు గోపాల్, సాయిబాబు, ఐటీసీ బీఎంఎస్ అధ్యక్షులు



బిజ్జం అశోక్ రెడ్డి, బీజేపీ నాయకులు చుక్కపల్లి బాలాజీ సంఘీభావం తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కోకన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఇంట్యూక్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు వీరన్న, కాంట్రాక్ట్ కార్మికులు కుమార్ తదితరులు పాల్గొని కార్మికుల నిరసనలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు అందజేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మండల పరిధిలోని జెడ్ వీరభద్రపురం ఎంపీపీఎస్ పాఠశాలకు భద్రాచలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బెంచీలు వితరణ చేశారు లైన్స్ క్లబ్ ప్రతినిధులు స్థానిక సర్పంచ్ కొమరం శాంతమ్మలు పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక విద్యార్థి దశలోనే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు పాఠశాలకు బెంచీలు అందించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులను స్థానిక సర్పంచ్ అభినందించారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు కమల రాజశేఖర్ వనజ మోహన్ రావు సూర్యనారాయణ కుమారి వార్డు సభ్యుడు చంటి




పలువురు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు పరామర్శ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంగువాయి బాడవ గ్రామంలో గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిల్లు దగ్ధమయ్యాయి సర్వం కోల్పోయిన బాదిత కుటుంబాలను భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు వంట సామాగ్రిని తెల్లం సీతమ్మ చేతుల మీదుగా అందించారు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని శాసనసభ సమావేశాలు ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే రాలేకపోయారని సమావేశాలు అయిన అనంతరం బాదిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరామర్శిస్తారని బాధితులకు ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాన్ని త్వరితగతిన వచ్చేలా చర్యలు చేపడుతామని ఆ



కుటుంబాలకు తెల్లని సీతమ్మ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నే సత్యనారాయణ మూర్తి మట్ట వెంకటేశ్వరరావు పిలక వెంకట రమణారెడ్డి మోతుకూరి శ్రీకాంత్ నరేంద్ర సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 300 కిలోల గోటి తలంబ్రాలను అందజేసిన గజ్వేల్ రామకోటి సంస్థ

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచల సీతారాముల కళ్యాణానికి సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ మూడు క్వింటాల్ల గోటి తలంబ్రాలను మంగళవారం నాడు భద్రాచల దేవస్థానం ఈవో దామోదర్ రావు అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు గత సంవత్సరం 250కిలోల కోటి తలంబ్రాలు అందించగా ఈ సంవత్సరం 300కిలోల గోటి తలంబ్రాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో ఒడ్లు ఓలిచి అందించారన్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు దంపతులు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని కొనియాడారు. ప్రతి



భక్తునిచే రామకోటి వ్రాయించడం హర్షించదగ్గ విషయమని ఈవో పేర్కొన్నారు. మేము వెళ్ళలేకున్న మా తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యమో అని, ఇంతటి భాగ్యాన్ని మాకు ప్రతి సంవత్సరం కలగజేయాలని రామకోటి రామరాజుకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంబీబీస్ చదువుతున్న యువతికి ల్యాప్‌ట్యాప్ అందజేసిన ఐటీడీఏ పీవో

భద్రాచలం ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై ఉన్న మక్కువతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ చదువుతూ తన కలలను నిజం చేసుకునేందుకు కృషి చేస్తున్న ఉయ్కే సింధుకు మహిళా సమితి ఆధ్వర్యంలో ల్యాప్టాప్ అందజేయడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా సమితి మహిళా సభ్యులను అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లో మహిళా సమితి సభ్యులు పీవో చేతులు మీదుగా వికె సింధు తల్లిదండ్రులు వెంకటలక్ష్మి మరియు బాబు లకు లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమె చదువుపై ఉన్న ఆసక్తి ఎంతో గొప్పదని, మహిళా సమితి సభ్యులు బాలిక యొక్క కూతుహలాన్ని చదువుపై ఉన్న ఆసక్తిని గమనించి లాప్టాప్ ను అందించడానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు. లాప్టాప్ అందించడం ద్వారా ఆమెకు చదువులో మరింత సౌలభ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బి ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ జి, కార్యదర్శి మాధవి మురళీకృష్ణ, సుభాషిని చంగల్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా పరిమి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు,సన్నిహితులు, స్నేహితులు, రాజకీయ సహచరులు, అభిమానులు శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఈ తరుణంలో ఎల్ఐసి ఆఫీస్ వద్ద, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో, అంబేద్కర్ సెంటర్ వద్ద,అయ్యప్ప స్వామి గుడి వద్ద కేక్ కట్ చేశారు. పరిమి శ్రీనివాసరావు శ్రీనివాసరావు రాజకీయపరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.



## అనాథలకు అండగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్

**- కారుణ్య ఆశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ**

**- అనాథ పిల్లలను ఆదుకోవడంలో దాతలు ముందుండాలి ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని కారుణ్య అనాథ ఆశ్రమం లోని పిల్లలకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.5 వేల రూపాయలు విలువైన నిత్యావసర వస్తువులను ఆశ్రమ పిల్లలకు ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి చేతుల మీదుగా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ కొప్పుల మురళి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ బాధ్యతగా పెంచుతున్న ఆశ్రమ నిర్వాహకులు సునీల్ కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా ఆశ్రమానికి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. సమాజంలోని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అనాథ పిల్లల అవసరాల కోసం తమ వంతు ఆర్థిక సాయం అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బందా సాయి కుమార్, ఆపక హరికృష్ణ, ఎడ్విన్ కిషోర్, జిలకర నాగరాజు మరియు విద్యార్థుల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సి, ఎస్టీ పిసిఆర్, అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహణ
- కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం మార్చి 24, ప్రభాతవార్త:

జిల్లాలో ఎస్సి, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ (పిఒఎ), పౌర హక్కుల పరిరక్షణ (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ పిసిఆర్) యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ సేవ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు దృష్ట్యా అందులో ఉన్న నిరాశ్రయులకు, అనాథలకు గుర్తింపు పత్రాలు ఆధార్, ఇతరత్రా లభించేలా నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని, పింఛన్ల జారీ, అవుట్సోర్సింగ్ ఉద్యోగం, పౌర హక్కులపై



అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహించడం, ఖమ్మం నగరం కార్పోరేషన్ 60వ డివిజన్ లో ఉన్న ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, సిపిఒ ఏ. శ్రీనివాస్, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, సభ్యులు జె. దాస్ మహరాజ్, అన్నం శ్రీనివాసరావు, ఎం. అంజయ్య, జీవి. భద్రయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం ప్రారంభం

**ఖమ్మం టౌన్,మార్చి 24,ప్రభాతవార్త:** ఖమ్మం నగర కెమిస్ట్, డ్రగ్గిస్ట్



అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాలువ ఒడ్డు లోని జాకీర్ మెడికల్ షాప్ నందు ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేయగా ఖమ్మం జిల్లా ఏ డి అరవింద్ కుమార్ ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు. ఈ ఉచిత చలివెంద్రాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఏ టౌన్ అనిల్ కుమార్. డి ఏ రూరల్ దేవేందర్ రెడ్డి,హరగోపాల్, మొలాలి, రాజారావు, నాగేశ్వర్ రావు, జనార్దన్ రావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908కు సమాచారం అందించాలి
- పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం విద్యా విభాగం,మార్చి 24, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరీస్ స్కూల్ లో నిర్వహించిన పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మేయర్ పునకొల్లు నీరజ, ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని, డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు.డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని అన్నారు. డ్రగ్స్ వాడకం నివారణ కోసం విద్యా సంస్థలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ బలోపేతం చేయాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను పిల్లల ద్వారా చెప్పించాలని అన్నారు. ప్రతి పేరెంట్, టీచర్ మీటింగ్ లో డ్రగ్స్ గురించి చర్చ జరగాలని అన్నారు. పాఠశాలకు అధికంగా గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పిల్లల ప్రవర్తన రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే దానికి కారణాలను పరిశీలించాలని, ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే తగిన చికిత్స అందించి ఆ అలవాటు నుంచి బయట పడేయాలని అన్నారు.యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు



సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. 1908కు వచ్చిన సమాచారం పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. డ్రగ్స్ కు బానిసలైతే డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు.రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు. సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ..పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సిగరెట్, మద్యం, గంజాయి డ్రగ్స్ సేవకం వల్ల మన ఆరోగ్యం పాడవుతుందని మేయర్ తెలిపారు. స్కూల్ స్థాయి నుంచి చాక్లెట్ల రూపంలో గంజాయి అలవాటు చేసేందుకు కొందరు దుర్మార్గులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. పాఠశాల వద్ద తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మేయర్ సూచించారు. యువత బాగుంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని, డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్ల బారిన పడవద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకం దేశంలో పెద్ద సమస్యగా మారిందని, డ్రగ్స్ నివారణకు పోలీస్, ఎక్సైజ్ శాఖలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల మన ఆరోగ్యం కుటుంబం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని, దేశ భవిష్యత్తు యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, విద్యా శాఖ సీఎంఒ ప్రవీణ్ కుమార్,అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర మడుపల్లి రామాలయాలకు ఉత్సవ కమిటీలు

మధిర మార్చి 24 ప్రభాతవార్త:



మధిర పట్టణంలోని రామాలయం మడుపల్లి లోని శ్రీ కోదండ రామాలయానికి శ్రీరామనవమి సందర్భంగా ఉత్సవ కమిటీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంగళవారం ప్రకటించింది.మధిర శ్రీ కోదండ రామాలయం ఉత్సవ కమిటీ సభ్యులుగావంగవీటి రాజశేఖర్ సంపసాల నరసింహారావుగద్దం సుగుణ బహాటం వనజ అవధానుల భాస్కరరావు పిల్లలమర్రి ధనలక్ష్మి లను నియమించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కమిటీ సభ్యులచే ఈవో రామకోటేశ్వరరావు సమక్షంలో లాంఛనంగా బాధ్యతలను చేపట్టారు. కమిటీ సభ్యులుగా నియమితులైన వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు.

- మడుపల్లి ఆలయ కమిటీ

మడుపల్లి శ్రీ కోదండ రామాలయం శ్రీరామనవమి ఉత్సవ కమిటీని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రకటించింది కమిటీ సభ్యులుగా పగడాల భాస్కరరావు మల్లవరపు వెంకటేశ్వర్లు శీలం రాజేశ్వరి తోగరులక్ష్మి మారుపోగు పుల్లయ్య లు ఉన్నారు. ఈ కమిటీ లు ఈనెల 31 వరకు ఆలయంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలు పట్టాభిషేకం ఇతర కార్యక్రమాల నిర్వహణలో బాధ్యత నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉత్తర్వులలో పేర్కొన్నట్లు ఈవో తెలిపారు.

# పర్ణశాలలో వైభవంగా గరుడాధివాసం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

శ్రీరామనవమిని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల లో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో మంగళవారం గరుడాదివాసాన్ని వైభవంగా నిర్వహించారు ఈనెల 27వ తేదీన పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం జరగనుంది ఆలయ పండితులు శాస్త్ర యుక్తంగా గరుడాధివాసాన్ని నిర్వహించారు సాయంత్రం తిరువీధిసేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# జాతీయ లోక్ అదాలత్ తో కేసులు పరిష్కారం

- రఘు నాథ పాలెం ఐ ఎండీ ఉస్మాన్ షరీఫ్

రఘునాథపాలెం మార్చి 24(ప్రభాత వార్త) జాతీయ లోక్ అదాలత్ తో అన్ని కేసులు పరిష్కారం చేసుకోవచ్చునని రఘు నాథ పాలెం సి ఐ ఎండీ ఉస్మాన్ షరీఫ్ అన్నారు. మార్చి 28 తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగనున్న నేపథ్యంలో చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం అన్నారు.రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజీ పడవచ్చునని తెలిపారు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు..

# డ్రగ్స్ నిర్మూలనలో అందరి భాగస్వామ్యం అవసరం: సీపీ సునీల్ దత్

**- పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి**

**- డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు**

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి కాపాడేందుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలని, వారి ప్రవర్తన, స్నేహితుల వర్గం, అలవాట్లపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. సరైన మార్గదర్శనం ద్వారా



పిల్లలను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచవచ్చని అన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే తమ ఉజ్వల భవిష్యత్తు సురక్షి తంగా ఉంటుందని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల బారిన పడితే జీవిత లక్ష్యాలు దెబ్బతింటాయని, అందువల్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి లేదా ఇతర డ్రగ్స్ వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే 1908 నంబర్‌కు లేదా సమీప పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరించి, సమాజాన్ని మాదకద్రవ్యాల నుండి రక్షి ంచేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి, నార్కోటిక్ ఏసీపీ సోమనాథం, ఎస్సై సంతోష్, సామినేని వెంకటేశ్వరరావు, చెరుకుపల్లి జగన్నాథం (సర్పంచ్, మేడేపల్లి), తోట వెంకటేశ్వర్లు (సర్పంచ్, కట్టుకూరు), కందుల బాలచందర్ (సర్పంచ్, వెంకటాపురం) పాల్గొన్నారు.

## నార్కో టెర్రరిజం తో దేశానికి ముప్పు

**- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం**

**- తొలి అడుగు మన కుటుంబం నుండేడి**

**- అడిక్షన్ సెంటర్‌లతో బాధితులకు సురక్షణ**

**- ఈగల్ టీం అదనపు ఎస్పి పి కృష్ణమూర్తి,**

**వైరా ఏసిపి సారంగపాణి**

మధిర మార్చి 24 ప్రభాతవార్త:

దేశంలో రాష్ట్రంలో నార్కో టెర్రరిగాన్ని విస్తరింప చేసే దిశగా జరుగుతున్న చర్యలు యువత భవిష్యత్తుకు పెనుముప్పుగా మారుతుందని రాష్ట్రఈగల్ టీం అదనపు ఎస్పీ పి కృష్ణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమాన్ని మధిర పట్టణ సర్కిల్ పరిధిలో రూరల్ సర్కిల్ పరిధిలో మంగళవారం నిర్వహించారు. పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో టౌన్ ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు ఎస్పీ కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రధానంగా యువత పై నార్కోటిక్ ప్రభావాన్ని విస్తృతం చేయడం ద్వారా బావి మానవ వనరులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీం ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించాలన్న లక్ష ్యంతో పోలీసు శాఖలో ఉన్న ప్రత్యేక టీం పని చేస్తున్నదని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అది తొలుత మన ఇంటి నుండే మన పిల్లల పై పర్యవేక్షణ దృష్టితోనే ప్రారంభం కావాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడితే వారి జీవితం దుర్లభంగా మారుతుందని అన్నారు. వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మానసిక పరిస్థితిని గమనించి తమకు సమాచారం ఇస్తే కౌన్సిలింగ్ చేయడంతో పాటు డిఅడిక్షన్ సెంటర్ల ద్వారా వారికి ఉచిత ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. నిషేధిత డ్రగ్స్ వినియోగం చేసిన అమ్మకాలు చేసిన అది చట్టరీత్యా తీవ్రంగా పరిగణించబడుతుందని, పోలీస్ కేసులు నమోదు చేస్తే తప్పనిసరిగా శిక్ష అనుభవించాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. మధిర నియోజకవర్గం డ్రగ్స్ రహిత గంజాయి రహిత ప్రాంతంగా నిర్మించాలన్న తలంపు ప్రతి ఒక్కరిలో ఉండాలని పోలీస్ శాఖ చేపడుతున్న



ఈ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఏసిపి సారంగపాణి కోరారు. రాష్ట్రంలో 36, కేంద్ర ప్రభుత్వం ద్వారా 14 డి అడిక్షన్ సెంటర్లు పనిచేస్తున్నాయని డ్రగ్స్ బారిన పడినవారు పూర్తిగా స్వస్థత చేకూర్చేందుకు ప్రభుత్వం ఉచిత వైద్య సేవలను అందిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సీఐ దోమల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన విద్యార్థులు మున్సిపల్ కౌన్సిలర్లు రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ సిబ్బంది మెప్మా అంగన్వాడి లతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధనికుమార్, తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు ప్రభుత్వ వైద్యాధికారి కనక పూడి అనిల్ కుమార్ ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి మున్సిపల్ కమిషనర్ అరిగేల సంపత్ కుమార్ టౌన్ ఎస్ఐ నవిత సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

**మధిర రూరల్ పరిధిలో:** మధిర రూరల్ సర్కిల్ పరిధిలో దెందుకూరు సిరిపురం గ్రామాలలో మధిర సీఐ డి మధు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కూడా రాష్ట్ర ఈగల్ టీం అదనపు ఎస్పి కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు పగిడిపల్లి శ్రీనివాసరావు దుంప లక్ష్మీ ్మ వెంకటేశ్వర్ రెడ్డి వైద్యాధికారి పృథ్వి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం: ఉప సర్పంచ్ బానోతు కొండ

**బోనకల్, ప్రభాతవార్త:** డ్రగ్స్ వ్యసనాన్ని పూర్తిగా నిర్మూలించి, యువతను సక్రమ దారిలో నడిపించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తోందని ఉప సర్పంచ్ బానోతు కొండ తెలిపారు. సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో డ్రగ్స్ వినియోగం పెరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా యువతలో చైతన్యం కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, మద్యపానం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



గ్రామస్తులు, యువకులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో గ్రామ ప్రజలు, యువత, పోలీసు శాఖ కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన తెలిపారు.




## యువత మాధకద్రవ్యాల ఉచ్చులో పడొద్దు

**- ఎస్ఐ ఎం రమేష్ కుమార్**

**- పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో**

**విద్యారులకు డ్రగ్స్‌పై అవగాహన**

మార్చి 24 ఎర్రుపాలెం ప్రభాతవార్త:




మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ అంధకారమవుతుందని, విద్యార్థులు మాధకద్రవ్యాల ఉచ్చులో పడొద్దని ఎస్సై ఎం రమేష్ కుమార్ అన్నారు . ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ ఈగల్ టీమ్ తో కలిసి యువత, విద్యార్థులకు మాధకద్రవ్యాల పై మంగళవారం అవగాహన నిర్వహించారు. మండలంలోని ఎర్రుపాలెం, మీనవోలు, బనిగండ్లపాడు, జమలాపురం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారులకు డ్రగ్స్ వినియోగం పై అవగాహన కల్పించారు. అనంతరం ఎర్రుపాలెం రింగ్ సెంటర్లో విద్యార్థులతో మానవహారం, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని , గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ తో పాటు వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని ఆయన సూచించారు. నిషేధిత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెర్రస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై, కొంత మంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణ కాలం సంతోషం కోసం విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీసు శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈగల్ టీమ్ ఎస్సై కుమారస్వామి, ఎంపిడివో బి సురేందర్, ఎంఈవో మురళీమోహన్ రావు, ఏఈవో బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ నంద్రు అశ్విని, హెడ్ కానిస్టేబుల్స్ బుల్లయ్య, లక్షీ ్మ కుమారి, కానిస్టేబుల్స్ ఉపేందర్ కృష్ణ, శివప్రసాద్, శంకర్, సాయిలు పాఠశాలల అధ్యాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేట్ కన్నా ప్రభుత్వా ఆసుపత్రులే ప్రాధాన్యం...

- తాము పనిచేసే ఆసుపత్రుల్లోనే చికిత్స
- ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంపొందిస్తున్న భద్రాద్రి వైద్య సిబ్బంది
- సాధారణ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు
- మెరుగైన వైద్య సేవలకు నిలువెత్తు నిదర్శనం



**కొత్తగూడెం, మార్చి 24 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందే తాము సేవలందిస్తున్న అదే ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విశేషంగా నిలుస్తోంది. నర్సింగ్ ఆఫీసర్లు , ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ , ఆఫీస్ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు ఇదే తరహాలో తమ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు . సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమకు లభించే రీయింబర్స్ మెంట్, హెల్త్ కార్డ్ వంటి సదుపాయాల కారణంగా పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు లేదా కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఉండగా, భద్రాద్రి జిల్లాలో మాత్రం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులపైనే నమ్మకం ఉంచుతూ తమకు, తమ కుటుంబ సభ్యులకు అక్కడే చికిత్స చేయించుకుంటున్నారు. ఇటీవల పలువురు మహిళా సిబ్బంది తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కొద్ది నెలల క్రితం పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ మమత సిజేరియన్ ద్వారా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారం క్రితం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు సుఖప్రసవం నిర్వహించి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అలాగే ఇల్లందు ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న రజని సిజేరియన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు.





భద్రాచలం ఆసుప్రతిలో పనిచేస్తున్న డాక్టర్ ఆశా పర్వీన్ కి అదే ఆసుపత్రిలో సుఖప్రసవం జరిగింది. భద్రాచలం నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద కూతురికి డెలివరీ తర్వాత పుట్టిన శిశువు వెంటనే ఏడుపు రాకపోతే కొన ఊపిరితో ఉన్న శిశువును సైతం ఆ ఆసుపత్రిలోని పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స చేసి ఊపిరి పోసారు. అలాగే గడిచిన ఒక సంవత్సరం కాలం లో పదుల సంఖ్య లో సిబ్బంది భద్రాచలం, మణుగూర్ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగాయి. ప్రసవాలే కాకుండా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కంటి ఆపరేషన్లు, ఎముకల ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, మరియు ఇతర సేవలు సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో చికిత్స పొందారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రులలో వసతులు వైద్య ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఈ సంఘటనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు, ఉచిత రక్త పరీక్షలు, టీఫా స్కానింగ్, ఏసీ వార్డులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోగులకు అనుకూల సౌకర్యాలు, సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల స్థానికంగానే చికిత్స పొందేలా ఆసుపత్రి ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండటంతో ఉద్యోగులు కూడా తాము పనిచేస్తున్న ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఉచిత చికిత్స కి కార్పొరేట్ ఆసుపత్రులలో అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్యోగులు తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వైనం ఇటీవల ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన నాణ్యమైన ఆధునిక వైద్య సేవలకు నిదర్శనం గా చెప్పవచ్చు .

# సింగరేణి కార్మికులతోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలి

- బదిలీపై వెళ్లిన కార్మికులను తిరిగి వికెసిఎం ఓసికి బదిలీ చేయాలి
- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**రుద్రంపూర్, మార్చి 24 ప్రభాతవార్త:** వికెసిఎం ఓపెన్ క్యాస్టులో సింగరేణి సంస్థ యంత్రాలతో, సింగరేణి కార్మికులతోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని, ప్రైవేటీకరణవైపు యాజమాన్యం మొగ్గు చూపితే ప్రతిఘటిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షను సాబీర్ పాషా ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ వికె సిహెచ్పి క్రషర్ల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటుకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని, ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. కొత్తగూడెం పివికె5 ఇంక్లైన్ నుండి వెళ్లి సత్తుపల్లిలో సుదీర్ఘకాలంగా డెప్యూటేషన్ పై పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా మార్పు చేసి, వారికి తిరిగి కొత్తగూడెం ఏరియాలో పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో జికె ఓపెన్ క్యాస్ట్ నుండి సత్తుపల్లికి వెళ్లిన సింగరేణి ఉద్యోగులందరినీ తక్షణమే వికెసిఎం ఓసికి వెనక్కి తీసుకురావాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. సంస్థ లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనం చెల్లించడంలో యాజమాన్యం నిరక్ష్యం వహించడం తగదని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, ఎస్ నాగేశ్వర్ రావు, చందర్ రావు, రాములు, బండారు మల్లయ్య, కార్పొరేటర్ మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన ప్రకాశం స్టేడియం

- నేటి నుండి కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలు
- సర్వం సిద్ధం చేసిన నిర్వాహకులు





**కొత్తగూడెం, మార్చి 24 ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం మైదానం క్రీడాకారుల రాక కోసం ముస్తాబయింది. కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రకాశం స్టేడియం లో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. టోర్నమెంట్లో పాల్గొనే ప్రతి టీం మ్యాచ్ టైం కి అరగంట ముందే గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలని, టీం లేట్ గా వచ్చిన వారికి ఓవర్లు తగ్గించబడుతాయని, ప్రతి టీం ప్లేయర్స్ గమనించగలరని అన్నారు. ఉదయం 7:30 గంటలకు ఫస్ట్ మ్యాచ్ టీం గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలని, 2వ మ్యాచ్ టీమ్స్ 10:30 గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలని, 3వ మ్యాచ్ టీమ్స్ మధ్యహ్నం 1:30 గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలని, క్రీడా కారులు టోర్నమెంట్ నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో నిర్వాహకులు టీం ఈజీసీసీ భాస్కర్, రమేష్ ఓజీ, అప్పన్న, అశోక్, మహేష్, చిన్నబాబు, నాని, రామ్ రెడ్డి, నరేష్, జాహెద్, నర్సింహా, కో స్పాన్సర్ వెంకట్, రాహుల్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# "అవును! మనం టీబీని అంతం చేయగలం!"

- అవగాహనతోనే తరిమి కొడదాం...
- సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**కొత్తగూడెం, మార్చి 24 ప్రభాతవార్త:**




కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ రత్నాకర్, హెల్త్ డాక్టర్ డి. లలిత మాట్లాడుతూ... టీబీ వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్న సమయంలో 1882వ సంవత్సరం మార్చి 24న, డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారణమయ్యే ఖిమైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ఖి అనే బ్యాక్టీరియాను కనుగొన్నారు. టీబీ వ్యాధి నిర్ధారణకు, సరైన చికిత్సకు ఈ ఆవిష్కరణ చాలా ముఖ్యమైనది, దానికి గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 24 న నాడు అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. "అవును! మనం టీబీని అంతం చేయగలం!" అనే నినాధంతో ఈ ఏడాది అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. క్షయవ్యాధి (టీబీ) గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు ఈ ప్రాణాంతక వ్యాధిని అంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలిపారు. రెండు వారాలకు మించి ఆగకుండా దగ్గు రావడం, బరువు తగ్గడం, సాయంత్రం వేళ జ్వరం రావడం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటివి టీబీ ప్రధాన లక్షణాలు. వీటిని సాధారణ జలుబు లేదా దగ్గుగా పొరబడి అశ్రద్ధ చేస్తే వ్యాధి తీవ్రమవుతుంది అని, టీబీ పూర్తిగా మందులతో నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ రత్నాకర్, హెల్త్ డాక్టర్ డి. లలిత, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కేలో ఇండియా ట్రైబల్స్ రెజ్లింగ్ పోటీలకు వెంకటప్రసాద్ ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త:**



ఈనెల 26వ తేదీ నుండి ఏప్రిల్ 3 తేదీ వరకు ఛత్తీస్ఘడ్ రాష్ట్రం లో జరిగే కేలో ఇండియా ట్రైబల్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లాకు చెందిన ఏ వెంకట ప్రసాద్ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఫేస్ 2 ఖేలో ఇండియా ట్రైబల్స్ రెజ్లింగ్ జట్ల ఎంపిక పోటీలలో పలు అంతర్జాతీయ క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి 4 స్థానంలో నిలిచి కేలో ఇండియా ట్రైబల్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు అర్హత సాధించారు. జిల్లారెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ పి.కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ పొందుతున్న వెంకటప్రసాద్ గతంలో కూడా పలు జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ, ఫెడరేషన్ కప్, సీనియర్ నేషనల్ స్థాయిలలో అనేక రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో సత్తా చాటి బహుమతులు, పతకాలు గెలుపొంది ఇటీవల ఉత్తమ క్రీడాకారుడిగా కూడా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఖేలో ఇండియా ట్రైబల్ రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన వెంకటప్రసాద్ ను జిల్లా క్రీడా అధికారి యం.పరంధామరెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి.నరేష్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు, ప్రధానకార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ , పలు క్రీడాసంఘాల ప్రతినిధులు ,కోచ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# యశోదలో లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతం

**- ప్రాణాల అంచున నిలిచిన తల్లి, శిశువు**

**- యశోద మలక్పేట్ వైద్యుల సమయోచిత చికిత్సతో**

**ఇరువురి ప్రాణాలూ సురక్షితం**




**ఖమ్మం వైద్య విభాగం, మార్చి 24(ప్రభాతవార్త):** హైదరాబాద్ నగరం మలక్ పేట్ యశోద హాస్పిటల్ లో లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని గైనకాలజిస్ట్ డాక్టర్ జోష్నా తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డాక్టర్ సత్యసాయి సాహూ తో కలసి మాట్లాడుతూ...ఖమ్మం నాగరానికి చెందిన 32సంవత్సరాల యువతికి ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షి తంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచిందన్నారు. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి, అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. ఆ యువతికి బైకోర్నుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో అనేక ఇబ్బందులు ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారిందన్నారు. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా చేశామన్నారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు, నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో యన్ ఐ సీ యూ లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు సీపాప్ ద్వారా శ్వాస సహాయం, జాండీస్‌కు ఫోటోథెరపీ, హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం, క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం, ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు.

# ఇంటి పన్ను భారాలు తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం: నున్నా నాగేశ్వరరావు

**– సీపీఎం ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ ముందు భారీ ధర్నా**



**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మార్చి 24:** ఖమ్మం నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సీపీఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత జీ ఓ ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ఆమోదం తెలిపి క్రమక్రమంగా ప్రజలపై వివిధ రూపాల్లో ఆర్థిక భారాలు వేసే పనిలో పడింది అని ఆరోపించారు. చెత్త పన్ను, నీళ్ళు పన్ను, ఇంటి పన్ను ఇలా భారాలు వేయడం ప్రయివేటీకరణ లో భాగమే అని విమర్శించారు. తక్షణమే ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, కమీషన్, మేయర్, మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని నగర ప్రజలకు ఇంటి పన్నుల భారాలు నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే నగర ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసురావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కోసం తమ ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, టి విష్ణు, లీతి జబ్బర్, భుక్యా శ్రీనువాసురావు, శీరీ మీరా సాహిబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య , శీరీ నాగులు మీరా , బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లకు మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాట్లు

**ప్రభాతవార్త వ్యవసాయం మార్చి 24 :** యాసంగి లో మొక్కజొన్న సాగు చేసిన రైతుల కష్టాలు తీర్చేలా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. రైతుల నుండి, పంట సాగు చేసిన ప్రాంతాల నుండి మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కొనుగోలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మొక్కజొన్న కు క్వింటాకు మద్దతు ధర రూ. 2400 గా నిర్ణయించగా, బహిరంగ మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారులు రూ. 1600 నుంచి, 1800 వరకే కొనుగోళ్లు చేపట్టడం వల్ల, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ద్వారానే కొనుగోలు చేయాలని కోరుకుంటున్నారు. ఎప్పటిలాగానే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు బాధ్యతలు అప్పగించగా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ సూచనలతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేపడతారు. పంట అత్యధికంగా సాగు చేసిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు .. ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ సంవత్సరం యాసంగి లో ఖమ్మం జిల్లాలో 1.67 లక్షల ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 75 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న అత్యధికంగా సాగుచేసిన మండలా లైన చింతకాని, కొణిజర్ల, బోనకల్లు, రఘునాథ పాలెం, ముదిగొండ, ఏనుకూరు మొదలగు మండలాల్లో అత్యధికంగా మొక్కజొన్న సాగు సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు చేసిన మండలాల్లో రెండు నుంచి, మూడు కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు మొదలుపెట్టింది. మొత్తంగా ఖమ్మం జిల్లాలో 30 కేంద్రాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11 కేంద్రాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 41 కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. తొలి కేంద్రాన్ని ఖమ్మం జిల్లా చింతకాని మండలం కేంద్రాన్ని నిర్ణయించగా,



చింతకాని మండల కేంద్రంలో శుక్రవారం నాడు మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి. వెంకటేశ్వర్లు సహకార సంఘంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏప్రిల్ మొదటి వారం కల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో అన్ని కేంద్రాలను దశలవారీగా ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.




# ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి నిధుల**

**వినియోగంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం మార్చి 24, ప్రభాతవార్త:** ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ప్లానింగ్, మిషన్ భగీరథ, ఎన్పిడీసీఎల్, ఎస్సీ అభివృద్ధి శాఖ, మొదలగు వివిధ శాఖల పరిధిలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ నిధుల వినియోగంపై చర్చించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎస్సీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి శాఖ పరిధిలో షెడ్యూల్ కులాల లబ్ధిదారు లకు ప్రాధాన్యత ఇవ్వడం కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో సాగు ఆధునీకరణ, ఇతర అభివృద్ధి పథకాలు ఎస్సీ రైతులకు అమలు చేయడంలో కొంత వెనుకబడి ఉన్నామని, రాబోయే సంవత్సరంలో మరింత మెరుగ్గా ప్రణాళిక సిద్ధం చేసుకుని వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ విభాగంలో ఆయిల్ పామ్, మైక్రో ఇరిగేషన్ పథకాలలో ఎస్సీలకు కేటాయించిన లబ్ధిదారులు 20 శాతం కూడా చేరుకోకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఆరోగ్య లక్ష్మి స్కీంను మరింత మెరుగ్గా అమలు చేసి పూర్తి స్థాయిలో నిధులు వినియోగించాలని అన్నారు. ప్రతి శాఖకు విడుదల చేసే నిధులలో ఎస్సి లకు, ఎస్టీలకు తప్పనిసరిగా ఖర్చు చేయాలని అన్నారు. ఎస్సి అభివృద్ధి నిధుల వినియోగంపై రిపోర్ట్ పకడ్బందీగా తయారు చేసి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిడబ్ల్యూఓ వేల్పుల విజేత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డీఆర్డీవో కె. శ్రీరామ్, పిడి హౌసింగ్ బి. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పోలీస్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో బీసీ బాలికల స్కూల్ భవన నిర్మాణంకు రూ.29 కోట్ల నిధులు ఇవ్వండి

## - మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24:** మణుగూరులో బీసీ బాలికల పాఠశాల భవన నిర్మాణానికి రూ. 29 కోట్ల నిధులు ఇవ్వండి అని కోరుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి పాఠశాల (పినపాక బీసీ బాలికల స్కూల్) శాశ్వత భవన నిర్మాణం కోసం వెంటనే రూ. 29 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసి పినపాక ఎమ్మెల్యే పాయం కోరినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ప్రస్తుత ప్రైవేట్ భవనంలో పాఠశాల నడుస్తోందని, అక్కడ స్థలం వసతుల కొరత కారణంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించినట్లు, రామానుజవరం గ్రామంలో ఐదు ఎకరాల భూమి గుర్తించబడిందని, అక్కడ పాఠశాల, కళాశాల భవనాలు, వసతి గృహాలు ఇతర సౌకర్యాలతో కూడిన సమగ్ర క్యాంపస్ నిర్మాణానికి రూ. 29 కోట్ల అంచనా వ్యయాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ లేఖలో పేర్కొన్న అంశాలతో పాటు, ఎమ్మెల్యే అదనపు వివరాలను కూడా మంత్రికి తెలియజేసినట్లు ప్రస్తుతం ఈ సంస్థలో పాఠశాల విభాగంలో 291 మంది విద్యార్థినులు, జూనియర్ కాలేజీ విభాగంలో (1వ మరియు 2వ సంవత్సరం) 120 మంది విద్యార్థినులు మొత్తం కలిపి 411 మంది బాలికలు చదువుకుంటున్నారని, బోధనా, బోధనేతర సిబ్బంది కలిపి మొత్తం 451 మందికి తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అత్యవసర అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి నిధుల మంజూరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేసిన వినతిపత్రంపై రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించి మణుగూరులో బీసీ



బాలికల విద్యకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, సమస్య పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని,. ప్రభుత్వం బీసీ విద్యార్థుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారని ఎమ్మెల్యే పాయం తెలిపారు.




# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం

## - పినపాక నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24:**



పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. పినపాక యోజకవర్గంలోని ఏడు మండలాల్లో పలు ప్రాధాన్య సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ప్రధాన సమస్యలు తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరత ఉందని, పాత రహదారుల మరమ్మతులు, కొత్త రహదారుల నిర్మాణం అవసరం ఉందని, వ్యవసాయ భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పించాలని కోరారు. అర్యోగ పరంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదల చేయాలని, వైద్య సిబ్బంది, పరికరాల కొరత నివారించాలని, విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని, అదనపు తరగతి గదుల నిర్మాణం, అవసరమైన సదుపాయాల కల్పన, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మాణం చేయాలని, మణుగూరు మండలం అభివృద్ధి కోసం, మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ ప్రధాన సమస్యల వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చార ని ఎమ్మెల్యే పాయం తెలిపారు,

# క్రీడాకారునికి అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24:** ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన 47 వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో టీజీ జెన్కో తరపున టీంలో బిటిపిఎస్ ఉద్యోగి అమీర్ ఖాన్ (ఆర్టిజన్) పాల్గొని 105 కిలోల విభాగంలో తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న మంగళవారం క్రీడాకారున్ని ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మురళీకృష్ణ ఎస్ఈ(అడ్మిన్ ) శ్రీనివాసరావు డీవై సీసీఏ, కల్తీ నరసింహారావు, సత్యనారాయణమూర్తి,



దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ గొడుగులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24:** మణుగూరు తెలంగాణ చౌరస్తాలో చర్మకారులు బో ల్లెపల్లి అజయ్, పోతూరి నాగేశ్వరరావు లకు వీధి గొడుగులను లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం మధుమేహ వ్యాధి పై అవగాహన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో చార్టర్ ప్రెసిడెంట్ హరిబాబు, రీజనల్ చైర్ పర్సన్ సత్యనారాయణ, జోన్ చైర్ పర్సన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావు, సెక్రెటరీ ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, జిల్లా జిఎల్టి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# మాదకద్రవ్యాల పై గ్రామాల్లో పోలీసులు సదస్సులు...

**సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త:** ప్రపంచ మాదక ద్రవ్యాల నిషేధం పురస్కరించుకొనిసత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ ల ఆదేశాలతో డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలమీద మంగళవారం ఏంసూరు మండలంలోని లింగపాలెం వేంసూరు మెద్దులగూడెం వెంకటాపురం తదితర గ్రామాల్లో అవగాహన సదస్సు లు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. యువత వాటికి బానిసలు కాకుండా ఉండాలని, విక్రయించే వారి మీద చట్టపరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటాము అనిపోలీసులుహెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ అనిల్ కుమార్ ఎస్ఐ కవిత వేంసూరు ఎమ్మార్వో మాణిక్యరావు, ఎంపీడీవో ఏపియమ్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షుడు వెల్ది జగన్మోహన్రావు, జిల్లా కార్యదర్శి




ఎర్రా సత్యం, లింగపాలెం వైఎస్ సర్పంచ్ గన్నేని సురేష్, వేంసూరు సర్పంచ్ యుండి పక్రుదిన్ , ఏఎంసీ డైరెక్టర్ అక్బర్, వేంసూర్ వైస్ సర్పంచ్ ఏడుకొండలు, వార్డ్ నెంబర్లు మాజీ వైస్ ఎంపీపీ అట్లూరి సత్యనారాయణ రెడ్డి బీరాపల్లి వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి, వైయస్ బంజర సర్పంచ్ రంగారెడ్డి, నాయుడి బాపూజీ, వెల్ది ప్రసాద్, నరసింహ స్వామి, మొగలిపువ్వు శ్రీను, శేఖర్, చలారి రాంబాబు, సాదురాజు, ఇమ్మడి శివ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణుగూరు పీహెచ్ సీలో హెల్త్ క్యాంప్ విజయవంతం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24:** మణుగూరు పీ హెచ్ సీలో



ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య ప్రచారం – ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పీ హెచ్ సీ వైద్య అధికారి డా. సునీల్ నేతృత్వంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో 238 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఈ శిబిరంలో వైద్య సేవలు, అందజేసి ల్యాబ్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరం లో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సునీత, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కేశవరావు, డాక్టర్ చంద్రహాస్, డాక్టర్ గౌరి ప్రసాద్, డాక్టర్ అఖిల్ లు వైద్య సేవలు అందజేశారు. ఈకార్యక్రమానికి మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ రావు, సీఐ పాటి నాగబాబు, ఏరియా అస్పత్రి సూపరింటెండెంట్ డా. గౌరి ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులుతోపాటు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిబిరాన్ని సందర్శించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్...

## - లెక్చరర్‌ని దేహశుద్ధి చేసి పోలీసులుకు అప్పజెప్పిన కుటుంబీకులు

**సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త:** విద్యార్థుల్ని విద్యాబుద్ధులు ను నేర్పి ప్రయోజకుల్ని చేయాల్సిన విద్యావేత్తలు వక్ర బుద్ధితో వక్రమార్గంలో విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించి కుటుంబీకులు చేతిలో దేహ శుద్ధికి గురైన సంఘటన సత్తుపల్లిలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగింది. ఈ సంఘటన సత్తుపల్లి పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించగా చివరకు దేహశుద్ధి గురైన లెక్చరర్ ను స్థానిక పోలీసులకు అప్పజెప్పి అతను పై విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాలు ప్రకారం సత్తుపల్లి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్న అంజిబాబు ఈ కళాశాలలో బిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తన మోటార్ సైకిల్ పై వెక్కించుకొని పుస్తకం ఇస్తానని రూమ్ లో కి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని ఈ



విషయం కుటుంబీకులకు విద్యార్థిని తెలియజేయడంతో కళాశాలకు వచ్చిన కుటుంబీకులు లెక్చరర్ను దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేసి అప్పజెప్పడం జరిగింది. విద్యార్థిని, కుటుంబీకుల, ఫిర్యాదు మేరకు కళాశాల హిస్టరీ లెక్చరర్ అంజిబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ వీర ప్రసాద్ తెలిపారు.

# ఉచిత హోమియోవైద్య శిబిరానికి విశేష స్పందన

**ఇల్లందు, మార్చి 24, ప్రభాతవార్త:**





మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచారి (ఇకె) ఆధ్యాత్మిక సేవా సంస్థ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాస్ గుప్తా, సుదర్శన్ గుప్తా, గౌరిశెట్టి కృష్ణ గుప్తా (మాయ), 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్ నిర్వహణలో భాగంగా మంగళవారం స్థానిక రాందేవ్ బాబా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణంతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 100 మందికి ప్రముఖ హోమియో వైద్యులు డికొండ రాములు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసి పలు సూచనలు చేశారు. దీర్ఘకాలిక సమస్యలకు హోమియోపతి ద్వారా మంచి పరిష్కారాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ క్యాంపులో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్తారపు కట్ట పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ఇల్లందు, మార్చి 24, ప్రభాతవార్త:**



మండలంలోని ముత్తారపు కట్ట ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న 8 మంది విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటారని మంగళవారం పాఠశాల ఉపాధ్యాయుడు కబ్బాకుల రవి తెలిపారు. గత నెల 19న జరిగిన గురుకుల ప్రవేశ పరీక్షలు రాయగా ఈనెల 24న వెలువడిన గురుకుల పరీక్ష ఫలితాలలో 8 మంది విద్యార్థులు ఐదవ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యారన్నారు. నలుగురు విద్యార్థులు టిజిటిడబ్ల్యూఆర్ఎస్ సుదిమళ్ళ, ఇద్దరు టిజిటిడబ్ల్యూఆర్ఎస్ దమ్మపేట, ఒకరు యంజేపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్ కొత్తగూడెం, ఒకరు యంజేపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్ సత్తుపల్లి గురుకులాల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు. గురుకులాల్లో సీట్లు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# లక్ష్య సాధన కోసం కృషి

**ఇల్లందు, మార్చి 24, ప్రభాతవార్త:**



ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్ష ్యసాధన కోసం అధికారులు, సిబ్బంది నడుం బిగించారు. అందులో భాగంగా మంగళవారం ఇల్లందు పట్టణంతోపాటు రొంపేడులో గల లైసెన్స్ ఉన్న వ్యాపారస్తుల వద్దకు వెళ్లి నెలసరి నివేదికలతో పాటు మార్కెట్ ఫీజులను వసూలు చేశారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం లైసెన్సు ఉన్న ప్రతి ఒక్క వ్యాపారి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి ఈ నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్ శ్రీనివాస్, సిబ్బంది

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎస్బిఐ అధికారులు హెల్త్ సామాగ్రి పంపిణీ

**- 17 రకాల సామాగ్రిని పంపిణీ చేసిన బ్యాంకు మేనేజర్ కృష్ణ ప్రసాద్**




**చంద్రుగొండ ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ పాన్ ఇండియా సిఎస్ఆర్ ఆర్థిక సహాయంతో మిత్రా హోలిస్టిక్ హెల్త్ సొసైటీ సిఎస్ఆర్ ప్రాజెక్ట్ కింద తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించి వారికి కావాల్సిన పనిముట్లను, సామాగ్రిని, సమకూర్చి ఆసుపత్రిని ఉన్నతీకరించుటలో భాగంగా మంగళవారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 17 రకాల ఆసుపత్రి సామాగ్రి పనిముట్లను చంద్రుగొండ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ జి కృష్ణ ప్రసాద్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా కు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందేందుకు ఎస్బిఐ, సిఎస్ఆర్ ప్రాజెక్టు, కింద ప్రభుత్వాసుపత్రిలో కావాల్సిన పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి 17 రకాల సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. అందులో లేబర్ రూమ్ టేబుల్, వేచి ఉండే కుర్చీలు (3 ఇన్ వన్ ఎయిర్పోర్ట్ కుర్చీలు), ఐరన్ రాక్, స్ట్రెచర్, వీల్ చైర్ ఫోల్డబుల్, వాటర్ డిస్పెన్సర్, బేబీ వార్మర్, బీపీ డిజిటల్, ఆఫీస్ టేబుల్, ఫోకస్ లైట్, ఆఫీసు కుర్చీ, వెయిటింగ్ స్కేల్, స్టెతస్కోప్, ముసుగుతో నెబ్యులైజర్, థర్మామీటర్, గోడ గడియారం, ఎయిర్ కూలర్, రిఫ్రిజిరేటర్, వంటివి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకం తనూజా మాట్లాడుతూ.... పేదలు అత్యధికంగా వచ్చే ప్రభుత్వ ఆసుపత్రులకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సహాయం పేదలకు మెరుగైన వైద్యానికి సహాయపడతాయన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర హెల్త్ సొసైటీ సభ్యులు లక్ష్మీ ్మ, ఫార్మసి సిస్టర్ లక్ష్మి ్మ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రాజ్యసభ సభ్యుడి వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, మార్చి 24, ప్రభాతవార్త:**



నూతనంగా రాజ్యసభ సభ్యునిగా ఏన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని వ ం ం గ ళ వా రం హైదరాబాదులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాజ్యసభ సభ్యుడిగా పూర్తి సహాయ స ఎ ా క ా ం ా ల ం అందించాలని కోరారు.

# అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళులు



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 24:**

ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అమర వీరులకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. పివైఎల్ మండల అధ్యక్షులు తాటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి బానోతు ధర్మ, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్, శివరామ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ లు భారత స్వాతంత్ర ఉద్యమంలో ధైర్య సాహసాలు చూపిన విప్లవకారులని కీర్తించారు. అమరవీరుల ఆశయ సాధన కోసం యువత ప్రముఖ పాత్ర వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, వీరు, మురళి, సాయి, అశోక్, కోట్యా, బోజ్యా పలువురు యువకులు పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెట్లో "వంట గ్యాస్"

**- ఒక్కో సిలిండర్ రూ. 2500 నుంచి రూ. 3000**

**- కృత్రిమ కొరత సృష్టిస్తున్న డీలర్లు**

**- ఊరి బయటనే అమ్మకాలు**

**- వినియోగదారులు నానా అవస్థలు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 24:అంతర్జాతీయ యుద్ధం కారణంగా పెట్రోలియం ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడింది. ప్రధానంగా యుద్ధం మొదలైన రోజు నుంచే వంట గ్యాస్ కష్టాలు వస్తాయని జనం ముందుగానే ఊహించారు. కొద్ది రోజుల్లోనే సామాన్య జనం అనుకున్నంత పని అయింది. యుద్ధం రెండో రోజు నుంచే దేశంలో వంటగ్యాస్ కొరత ఏర్పడుతుందనే వార్తలు సైతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఇవి సామాన్య జనంలో కొంత ఆందోళన కలిగించాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వంటగ్యాస్ కొరత లేదు, ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని మరోవైపు స్పష్టం చేస్తూనే ఉంది. కానీ యుద్ధం పరిణామాలను ఆసరా చేసుకొని గ్యాస్ డీలర్లు మాత్రం సిలిండర్ల సరఫరాలో అంతరాయాన్ని సృష్టించారు. వంటగ్యాస్ కొరత సాకుతో సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నారు. ఈ క్రమంలో సిలిండర్ బుక్ చేసినా బండ దొరకాలంటే దాని కోసం నానా తిప్పలు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జూలూరుపాడు మండలంలో హెచ్పీ, ఇండేన్, భారత్ గ్యాస్ ఎక్కువగా వినియోగంలో ఉంది. వీటి ప్రధాన డీలర్లు అంతా కొత్తగూడెం, చంద్రుగొండ మండలంలోని పెనగడప సమీపంలో గోదాములు



ఏర్పాటు చేశారు. అక్కడి నుండి ఆయా డీలర్లు ముందుగా బుక్ చేసుకున్న వినియోగదారులకు ఆటోల ద్వారా సిలిండర్లను పంపిణీ చేస్తుంటారు. కానీ యుద్ధం ఆరంభం అయిన నాటి నుంచే పంపిణీ వ్యవస్థను నిలిపివేశారు. ప్రస్తుతం మార్కెట్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ అధికారిక ధర సుమారు రూ.950 ఉంది. కానీ, డీలర్లు ఖిస్టాక్ లేద్దు అనే సాకుతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే సమయంలో అదనపు డబ్బులు చెల్లించే వారికి మాత్రం గుట్టుచప్పుడు కాకుండా సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. కొన్ని కంపెనీలకు చెందిన డెలివరీ ఆటోలను ఊరి బయటనే నిలిపి అధిక ధరకు గ్యాస్ సిలిండర్లను అమ్ముకుంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు మాత్రం ఇంకా పది రోజుల టైం పడుతుంది అంటూ సమాధానాలు చెప్తున్నారు. ఫలితంగా రూ.900ల గ్యాస్ సిలిండర్, బ్లాక్ మార్కెట్లో డీలర్లు రూ.2500 నుంచి రూ 3000 రూపాయల వరకు ధర పలుకుతుంది. వినియోగదారుల అసహాయతను పెట్టుబడిగా మార్చుకొని డీలర్లు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న కారణంగానే గ్యాస్ సిలిండర్ల సమస్య మరింత జటిలంగా మారుతుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో చాలామంది కట్టెల పొయ్యి మీదనే వంట చేస్తూ పాత రోజులను గుర్తుకు తెచ్చుకుంటున్నారు. సంబంధిత యంత్రాంగం వంటగ్యాస్ బ్లాక్లో అమ్మకాలపై తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు బుక్ చేసుకున్న వారికి సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో దమ్మపేటలో కొవ్వొత్తుల ప్రదర్శన

### భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళులు

*దమ్మపేట, మార్చి 24 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం సమరయోధులు బ్రిటిష్ ప్రభుత్వంను



గడగడలాడించిన అమరవీరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులకు. ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారికి జోహార్లు అర్పిస్తూ ప్రధాన వీధిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవలు దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వం ను గడగడలాడించి అమరులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొప్పుల శ్రీనివాసరావు, కొలికి పోగు శ్రీనివాసరావు, భోగ్యం నరసింహారావు, అనిల్ కుమార్, కొలికిపోగు ప్రశాంత్ కుమార్, మోటేపల్లి ధర్మయ్య, జిసిసి హమాలీ మేస్త్రి భోగి సత్యం, హమాలీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకదే అగ్రస్థానం

*అశ్వారావుపేట రూరల్, మార్చి 24 ప్రభాతవార్త:*

పర్యావారవరణాన్ని పరిరక్షి ంచుటలో పిచ్చుకదే అగ్రస్థానమని, పిచ్చుకలను కాపాడాలని స్థానిక హైస్కూల్ హెచఎం హరిత అన్నారు. మంగళవారం పాఠశాలలో నేషనల్ గ్రాన్ కార్ప్స్ నిర్వహించిన




కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పంటల్ని కాపాడడంలోనూ, పర్యావరణాన్ని కాపాడడంలోనూ పిచ్చుకలదే ప్రధాన పాత్ర అని కానీ నేడు సెల్ టవర్లు కల్పిస్తున్న రేడియేషన్‌ను, ఎండ వేడిమిలను తట్టుకోలేక అవి కనుమరుగవుతున్నాయని అన్నారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా పిచ్చుకల దినోత్సవానిని కూడా నిర్వహించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మధు,చలపతిరావు, మధుబాబు, సువార్తమ్మ, పర్వీన్, హరిబాబు , సిఆర్‌పి !!ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త:*

మండలంలోని కొత్త నారంవారిగూడెంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కిన్నెర శ్రీను, కిన్నెర అర్జున అనే సోదరుల కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు మంగళవారం స్వయంగా కలిసి అండగా నిలిచారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు సామాన్లు పూర్తిగా దగ్ధమై, నిరాశ్రయులైన వారిని చూసి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబాలు తక్షణమే కోలుకోవాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన బియ్యం, నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతారని, బాధితులకు ప్రభుత్వం నుండి కూడా తగిన సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జూపల్లి రమణారావు, కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్యా ప్రసాద్, మోటూరి మోహన్, మనుగొండ నాగమణి, వెంకట నాగ ముత్యం, సోమిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## 9వ రోజుకు చేరిన రామన్నగూడెం వాసుల నిరాహార దీక్ష

*అశ్వారావుపేట రూరల్, మార్చి 24 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామములో ఉన్న భూ సమస్య ను పరిష్కారం చేసి ఆ భూములను అప్పగించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తున్న నిరాహార దీక్ష మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది.





ఈక్రమంలో 9 రోజులు నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న అధికారులు స్పందించక !!పోవడంతో దీక్ష చేస్తున్న ఆదివాసీలకు ఆహారం లేక పోవటంతో జిల్లా కలెక్టర్‌కార్యాలయం నుండి కొత్తగూడెం వైపు ఉన్న షాపుల దగ్గర బిక్షాటన చేశారు. బిక్షటన ద్వారా ఆహారం సేకరించి మా భూములను మేము సాధించే వరకు బిక్షటన చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష ను కొన్నసాగించటం జరుగుతుంది మా భూములను మేము సాధించే వరకు పోరాటం చేయటం జరుగుతుందని బిక్షటన చేస్తున్న ఆదివాసీ మహిళలు పిల్లలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆదివాసీ మహిళలు మాడి దుర్గ, కోర్స వీరమ్మ, సోరేం లక్షి ్మ, నారం రాజకుమారి పలువురు చిన్నారులు పాల్గొన్నారు.

## మండలానికి 24 హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కారేపల్లి సర్పంచ్

*కారేపల్లి మార్చి 24 మీ వార్త ప్రతినిధి*

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతోసింగరేణి మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా మండలానికి 24 ఐమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు అయ్యాయని కారేపల్లి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ తెలిపారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలలో రాత్రి సమయంలో వెలుతురు మెరుగుపడటంతో పాటు ప్రజల భద్రతకు కూడా ఎంతో ఉపయోగపడనుందన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు... మండల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తూ గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.






## గ్యాస్ కొరత బుక్ చేసిన పది రోజులకు డెలివరీ హోటల్స్ మూసివేత

### ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులు గోడౌన్ వద్ద బారులు తీరిన జనం

*దమ్మపేట రూరల్ మార్చి 24 ప్రభాతవార్త :*

గ్యాస్ కొరత సమస్య మండల వ్యాప్తంగా తీవ్రంగా వ్యాపించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు , ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది.మండల కేంద్రంలో ఇండియన్, హెచ్.పీ, భారత్ గ్యాస్ మూడు ఏజెన్సీలు అందుబాటులో ఉన్నాయి. ఇంటి అవసరాలకు గ్యాస్ కొరత తగ్గిన వ్యాపార సముదాయాలకు తీవ్ర కొరత ఏర్పడింది. కమర్షియల్ బండలు అందుబాటులో లేకపోవడంతో వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారులు బుకింగ్





చేసిన పది రోజులు వరకు గ్యాస్ బండ డెలివరీ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బండ బుకింగ్ చేస్తేనే డెలివరీ చేస్తుండడంతో గ్యాస్ దొరకని హోటల్స్ యజమానులు చేసేది లేక హోటల్స్ ను మూసి వేస్తున్నారు. దీంతో చిరు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు సతమతమవుతున్నాయి. పల్లెల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. చాలాకాలం తర్వాత కట్టెల పొయ్యితో వంటలు చేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి.హోటల్స్ లో పనిచేసుకొని జీవనం సాగిస్తున్న ఎంతోమంది ఉపాధిని కోల్పోతున్నారు. హోటల్స్ పని తప్ప వేరే పని చేతకాక ఖాళీగా కూర్చుంటున్నారు. నిత్యం హోటల్స్ నుంచి అల్పాహారం, భోజనం తెచ్చుకునేవారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకోవడానికి కొంతమందికి కేవైసీ అవ్వకపోవడం, ఫోన్ నెంబర్ లింక్ కాకపోవడం చాలామంది వినియోగదారులకు సమస్యగా మారింది. దీంతో గ్యాస్ గోడౌన్ వద్ద జనాలు బారులు తీరుతున్నారు. ఇప్పటికే దమ్మపేటలో కొన్ని హోటల్స్ మూతపడ్డాయి.ఇలాగే ఇంకా కొన్ని రోజులు గ్యాస్ కొరత కొనసాగితే తీవ్ర ఇబ్బందులు తప్పవు అనేది హోటల్ యజమానుల మాట. కమర్షియల్ గ్యాస్ బండ 10 కేజీలు అందుబాటులో ఉన్న రూ : 1600 డిపాజిట్ చేయాల్సిన పరిస్థితి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారస్తులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు చేపట్టి గ్యాస్ కొరత నివారించాలని కోరుతున్నారు.

## నేడు ఇజిఎస్ సామాజిక తనిఖీ చర్చా వేదిక

*దమ్మపేట, మార్చి 24 ప్రభాతవార్త:*

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా దమ్మపేట మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో 01.04.2024 నుండి 31.03.2025 వరకూ జరిగిన ఉపాధిపనులపై నేడు అనగా 25వ తేదీన 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ చర్చ వేదిక జరుగుతుందని ఎంపిడిఓ రవీంద్రరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఈ బహిరంగ చర్చావేదిక జరుగుతుందని తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి..

### .వైరా ఏసిపి సారంగపాణి మత్తు పదార్థాలను కూకటి వేళ్ళతో పెగిలించే బాధ్యత యువతదే

*వైరా టౌన్ మార్చి 24 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాలను కూకటివేళ్లతో పెగిలించే బాధ్యత యువతదేనని వైరా ఏసిపి ఎస్ సారంగపాణి అన్నారు. వైరా మండలంలో తాటిపూడి రెబ్బవరం వైర మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బ్రాహ్మణపల్లి లో మరియు కేజీ సిరిపురం గ్రామంలో మత్తుపదార్థాలపై



యువతకు ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఅవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసిపి ఎస్ సారంగపాణి మాట్లాడుతూ దేశంలో అనేక రకాలుగా డ్రగ్స్ యువత వినియోగిస్తున్నారని వాటిని వినియోగించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తక్షణమే యువత మత్తు పదార్థాలను విడనాడాలని లేని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచ్ శెట్టిపల్లి మాట్లాడుతూ గ్రామంలో మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న యువత సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తే 2000 రూపాయల నగదు పురస్కారం అందజేస్తానని తెలిపారు. అనంతరం ఈగల్ టీం సీఐ బివి ప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అవగాహన కల్పించాలని కోరారు. ఈగల్ ఫోర్ సిబ్బంది అనిల్ కుమార్, విజయ్, ఎక్సైజ్ శాఖ ఎస్సై సాయికుమార్, డిపార్ట్మెంట్ డిఆర్ఓ బి శ్రీను, వైరా ఎస్సై పుష్పాల రామారావు, ట్రైన్ ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శేషి రెడ్డి, సిరిపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో రూ.2.09 కోట్ల ధర పలికిన పండితాపురం పశువుల సంత

### గత ఏడాది ధర రాకపోవడంతో కలెక్టర్ కు నివేదిస్తామని తెలిపిన అధికారులు

*కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం లోనే అతిపెద్ద పశువుల సంతగా పేరు పొందిన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం కోట్లలో ధర పలికింది.కానీ గత ఏడాది ధర రాలేదని జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని అధికారులు తెలిపారు.సంత భవనం లో మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు.ఇప్పటి కే మూడుసార్లు వేలం పాట నిర్వహించగా కనీస మద్దతు ధర రాలేదని అధికారులు వాయిదాలు వేశారు.ఈ వేలం పాటలో పండితాపురం గ్రామానికి చెందిన గిరిజన యువకులు భూక్య వీరన్న, బోడా శ్రీను,దారావత్ వినోద్ కుమార్,ధరావత్ విన్ని బాబు ల మధ్య పోటాపోటీగా వేలం పాట కొనసాగింది.చివరకు భూక్య వీరన్న 2 కోట్ల 9 లక్షల కు పాట పాడారు.అయితే గత ఏడాది సంత వేలం పాట మద్దతు ధర రాలేదని జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని జిల్లా కలెక్టర్ నిర్ణయం మేరకు తదు పరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.గతం లో మాదిరి గా ఈ సంతకు భారీ ఎత్తున పశువులు, గేదెలు రావడంలేదని కోట్ల రూపాయలతో వేలం దక్కిం చుకున్న తమకు నష్టం వాటి ల్లుతుందని సంత వేలం పాటలో పాల్గొన్న గిరిజన యువకులు అధికారులకు తెలిపారు.తాము గత ఏడాది పాట పాడి తీవ్రంగా నష్టపో యామని కాంట్రాక్టర్ వీరన్న వెల్లడించారు.ఈ సంత వేలం పాట దక్కితే సుమారు 30 మంది తనలాంటి యువకు లకు ఉపాధి దొరుకుతుందని అందుకే ఈ వేలం పాటలో తాము పాల్గొంటున్నామని తెలిపారు.ఈ వేలం పాటలో సర్పంచ్ ధారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికా ర్జునరావు,డి ఎల్ పి ఓ విజయలక్ష్మి ,ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓలు వివీఎస్ శాస్త్రి, రవీంద్ర ప్రసాద్, జి ఎస్ నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జి.శంకర్,జి.నెహ్రూ,విజయ్ కుమార్,నాగేంద్రబాబు, ప్రవీణ్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పి.శ్రీకాంత్ సారథ్యంలో ఏఎస్ఐ వెంకటర త్నం ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించా రు.

## సామ్రాజ్యవాద విషకౌగిలిలో...భారతదేశం

### కొణిజర్ల మండలంలో ఘనంగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95 వ వర్ధంతి..

*కొణిజర్ల మార్చి 24ప్రభాత వార్త :*

స్వతంత్ర భారతదేశం చట్టపాలనలోనే ఉంటూ సామ్రాజ్య వాద విష కౌగిలి శక్తుల చెప్పు చేతల్లో బందీగా ఉన్నామా అనే వాస్తవిక అనుమానపు విమర్శను సిపిఎం పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు వ్యక్తం చేసినారు. భగత్ సింగ్ 95వ వర్ధంతిని పురస్కరించుకొని. సోమవారం నాడు చిన్నమునగాల గ్రామంలో డివైఎఫ్ఐ, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సభ కార్యక్రమం కామ్రేడ్ చింతనిప్పు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు హాజరై..భగత్ సింగ్ చిత్ర పటానికి మహిళా సంఘం నాయకురాలు చెరుకుమల్లి రాధ, కార్యకర్తలు అందరూ కొవ్వొత్తుల వెలుగుల్లో అమరవీరులకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా కుటుంబరావు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల ఆత్మ బలిదానాల పోరాటాన్ని వివరించారు . స్వాతంత్రానికి పూర్వం భారతదేశం బ్రిటిష్ వారి పాలనా కబంధ హస్తాల్లో మగ్గి, ప్రజలను కట్టు బానిసలుగా చేసి, నాటి పాలకులు దేశసంపదనంతా దోచుకుంటున్న రోజుల్లో కామ్రేడ్ భగత్ సింగ్,దేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావాలనే



కాంక్షతో విస్తృతమైన ఆలోచనలు చేసి సహచర విప్లవ వర్గ నాయకులు కామ్రేడ్ రాజ్ గురు, సుఖదేవ్ లతో కలిసి దేశ ప్రజలను చైతన్యం చేసేస్తూ మొద్దు నిద్రలో ఉన్న బ్రిటిష్ ప్రభుత్వాన్ని తన్నితరమాలనే ఉద్దేశ్యంతో తమ ప్రాణాల్ని కూడా లెక్క చేయకుండా పార్లమెంట్ మీద బాంబులు వేశారు. అప్రమత్తమైన బ్రిటిష్ అధికారులు ముగ్గురు వీరులను పట్టి బందించి ఉరితీసి చంపినారు.ఇలాంటి భగత్ సింగ్ లాంటి మహావీరులు చనిపోవచ్చు కానీ భారతదేశానికి స్వాతంత్రం రావడం కోసం వారు చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. కానీ నేటి యువత తాను, తన ఊరు,సమాజం, దేశాన్ని గురించిగానీ కనీసం ఆలోచించేటంత తీరిక లేని పరిస్థితుల్లో లేకపోవడం దురదృష్టం.ఆరోజు భగత్ సింగ్ దేశం కోసం ఆలోచించినట్లు, నేటి యువత ఆలోచిస్తే మన దేశం 50ఏళ్ళ ముందుకు అభివృద్ధి చెందేదని,ఆలా కాకుండా మళ్ళీ భారతదేశం సొంత రాజ్యాంగ చట్ట పాలనలోనే ఉన్నా, అమెరికా లాంటి సామ్రాజ్యవాద విష కౌగిలిలో మరోసారి చిక్కునేటటువంటి పరిస్థితి ఏర్పడుతుందినే అనుమానపు విమర్శ సందించారు.. నేడు అమెరికా అధ్యక్షులు ఏది చెప్తే దానికి తల ఊపే పరిస్థితి భారత ప్రధాని వ్యవహరిస్తున్నాడని,నేడు ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున యుద్ధమేఘాలు ఆవరించి ఆయిల్ కోసం ఆధిపత్య పోరాటం అమెరికా ఇజ్రాయిల్ కూటమి పెద్ద ఎత్తున నరమేధం సృష్టిస్తోందని,ప్రపంచంలో అనేక దేశాలు ఇట్టి నరమేధాన్ని ఖండిస్తూ ఉంటే భారత్ మోనం దాల్చడం ఎంత సిగ్గుచేటని,నేడు ప్రపంచంలో జరిగేటటువంటి ఒక తప్పును తప్పు అని చెప్పేటటువంటి స్థితిలో భారత ప్రభుత్వం లేదు. దేశానికి సంబంధించి మతము రాజ్యం వేరువేరుగా ఉండాల్సింది రెండిటిని కలగలిపి మైనారిటీ మతస్థులపై దాడులు చేస్తూ మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తూ..ఆర్ఎస్ఎస్ బిజెపి ఇలాంటి రాజకీయాలనుంచి ప్రజలను రక్షి ంచుకునెందుకే క. నాటి అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు వలె వారి యొక్క బాటలోనే.. మన దేశ ప్రజల ఆలోచనాప్రయాణం ఉండాలని, అలాంటి ఆలోచనలు కూడినటువంటి రాజకీయాలని ఈరోజు ఈ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ )చేస్తుందని,భవిష్యత్తు ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కంపసాటి శివరామకృష్ణ, చెరుకుమల్లి పురుషోత్తం, పాపగంటి ఆశీర్వాదం, చెరుకుమల్లి మోహన్ రావు, గుడిమల్ల దానేష్, గుడిమళ్ల మధు, ఇలారుపు మురళి, ఇల్లందుల శ్రీనివాసరావు, చట్టి లక్ష్మయ్య, పాపగంటి కరుణాకర్, కంప సాటి కరుణాకర్, తాత సీత భోగిన్ని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




## యువత భవిష్యత్తు రక్షణ ఈగల్ టీం ప్రధాన లక్ష్యం

### మాదక ద్రవ్యాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత : డీఎస్పీ నర్సింగ్ రావు

*కారేపల్లి,మార్చి 24 : ప్రభాతవార్త*

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మాదొక ద్రవ్యాలకు బానిసక కాకుండా యువత భవిష్యత్తు రక్షణ పోలీసు ఈగల్ టీం ప్రధాన లక్ష్ యమని తెలంగాణ ఈగల్ ఫోర్స్ టీం స్పెషల్ డిఎస్పి కే నరసిం హారావు అన్నారు.ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం



డ్రగ్స్ నివారణపైఅవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య పైనే దృష్టి సారించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు తమ శక్తిని క్రీడలు, విద్య ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు.ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ,ఈగల్ టీమ్ ప్రధాన లక్ష్ యమని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామ గ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నూనావత్ సాగర్, ఎక్సైజ్ సీఐ ప్రశాంతి, తాసీల్దార్ రమేష్, ఎంపీడీఓ శ్రీనివారావు, ఎంఈఓ జయరాజు, ఎస్ఐ గోపి, కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కాప చంద్రకళ

*వైరా టౌన్ మార్చి 24 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ 20వ వార్డు లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మంగళవారం 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబుతో కలిసి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి 12 లక్షల రూపాయలు కేటాయించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సాహాయం రఘురామిరెడ్డి కి డాక్టర్ కాపా చంద్రకళ మరియు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 12 లక్షల నిధులు మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణకు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో అభివృద్ధి ధ్యేయంగా పాలన కొనసాగుతుందని సిసి రోడ్ల నిర్మాణం నాణ్యతతో ఉండాలని నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపడితే సహించేది లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం షేక్ హుస్సేన్, నవీన్, షఫీ,ఖాజా, పృధ్వీ,రాజు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ మీద అవగాహన సదస్సు..

## - హాజరైన కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్...

**సత్తుపల్లి మార్చి24 ప్రభాతవార్త:**
సత్తుపల్లిజెవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం ఈగల్ సెల్ జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఈ కౌమార దశలో చెడు అలవాట్లు లోను కాకుండా మంచిగా చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్సై జీవన్ రెడ్డి విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు.



విద్యార్థులు తమ చుట్టుపక్కల జరిగే విషయాల పట్ల అవగాహన కలిగి ఎవరైనా తప్పుడు మార్గంలో డ్రగ్స్ అమ్ముతున్న వాడుతున్న తమకు సమాచారం అందించాలని అన్నారు.అలా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా ఎన్ గోపి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి సిపిడిఓ మెహరున్నిసా సత్తుపల్లి ఎస్సై వీరప్రసాద్ ,ఫారెస్ట్, అగ్రికల్చర్ మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త:**



రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంనకు బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా సత్తుపల్లి కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు లను హైదరాబాద్ వెళ్లకుండా ముందుస్తుగా సత్తుపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు లో కౌన్సిలర్ మిర్జా భాషా, మాజీ కౌన్సిలర్లు చంద్ పాషా, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, జొన్నలగడ్డ కృష్ణలు ఉన్నారు.

# సింగరేణి జిఎం కార్యాలయంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం...

## - హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి..

**సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త:**
సత్తుపల్లి సింగరేణి ఏరియా నూతనంగా ఏర్పాటైన తరువాత తొలిసారిగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సముద్రాల సుధాకర్ భరణి, ధారా భీమయ్య, ఆధ్వర్యంలో నిర్మాణాత్మక కమిటీ సమావేశం యజమాన్యం మంగళవారం ఏర్పాటు చేసింది. సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పైన తెలిపిన స్ట్రక్చర్ కమిటీ సభ్యులుపాల్గొని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్యంకు తెలిపారు.ప్రధమంగాజే వి ఆర్ ఓ సి డిస్పెన్సరి నందు లేడీ డాక్టర్ను వెంటనే ఏర్పాటు చేయాలి, ఐ ఈ డి ప్రకారం స్టాఫ్ ను నియమించి పీఎంఎఫ్, ఐఎంఈ టెస్టుల సెపరేట్ రూమ్స్ నందు ఏర్పాటు చెయ్యాలని, ప్రతి వారం స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చెయ్యాలని కోరారు.అలాగే పీవీ నరసింహారావు కాలనీ యందు కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల నీ, సీసీ కెమెరాలు వెంటనే ఏర్పాటు చేయాల నీ, చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేయాల నీ,అదేవిధంగా కిష్టారం ఓసీ నందు మాన్ పవర్ పెంచాలి (ఈపి



ఫిట్టర్స్/ ఈపి ఎలక్ట్రీషన్స్ / జనరల్ అసిస్టెంట్స్ ) 6వీ టి డంపర్ లోడింగ్ కు సూటబుల్ లోడర్లు వెంటనే ఏర్పాటు వారు కోరారు. సమంతా సి హెచ్ పినందు కొత్తగా వచ్చిన కాంట్రాక్ట్ లో సరిపడినంత మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాల నీ, క్యాంటీన్ సౌకర్యము మెరుగుపరచాల నీఅదేవిధంగా జె.వి.ఆర్.ఓసి నందు గల వర్క్ షాప్ లో ఫ్లోరింగ్ వెంటనే ఏర్పాటు చేయాల నీ, జే వి ఆర్ ఓ సీ నందు పనిచేస్తున్న ఉద్యోగులకు తగినన్ని షెడ్లు వెంటనే పెంచాల నీ,అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు ఓఆర్ఎస్ పాకెట్స్, మజ్జిగ ప్యాకెట్స్ వెంటనే ఏర్పాటు చేయాలి, డ్యూటీ టైమింగ్స్ మార్చా లని,బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులు తోనే తియ్యాలని,సత్తుపల్లి లో పది పడకల హాస్పిటల్ ను ఏర్పాటు చెయ్యాలని వారు కోరారు. సానుకూలంగా యజమాన్యం స్పందించినట్లు వారు తెలిపారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం

## - కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ హరిత

**కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త:**



డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం అని కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ హరిత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం పేరువంచ గ్రామం నందు ఏర్పాటుచేసిన తెలంగాణ స్టేట్యాం టీ డ్రగ్స్ పై అవగాహన సదస్సులో ఈగల్ ఫోర్స్ తెలంగాణ టీం అధికారి కె.శ్రీకాంత్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) , సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి అందరికీ వివరించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకునే విధంగా ప్రతి ఒక్కరిని అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి ,భరత్, వార్డ్ మెంబెర్స్,ప్రాథమిక వైద్యాశాల డాక్టర్, హై స్కూల్ హెచ్ ఎమ్ మోలాలి, సిపిఎస్ స్కూల్ హెచ్ ఎమ్ శ్రీనివాస్ రెడ్డి, ఎఎన్ ఎమ్ పద్మ, సుశీల,సీసీ ఫాతిమా, ఆశవర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ దీపిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ శాఖ వారు, అధికారులు,యువకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

**సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త:**
సత్తుపల్లి ఏరియా పరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. కిష్టారం మండల పరిషత్ పాఠశాలలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు అధికారి ఎల్ ఎస్ వి సునీల్ వర్మ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అంబేద్కర్ నగర్ కిష్టారం గ్రామానికి చెందిన ప్రజలు హాజరై బీపీ షుగర్ బ్లడ్ టెస్ట్ సంబంధిత వైద్య పరీక్షల్లో చేయించుకుని వారికి కావలసిన మందులను ఉచితంగా సింగరేణి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్ట్ అధికారి ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , సింగరేణి వైద్యులు డాక్టర్ కె శివ కుమార్ , కిష్టారం



వెల్ఫేర్ ఆఫీసర్ సాయి శ్వేత కిష్టారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు..

## - మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..

## - పలు శాఖల అధికారులు...

**సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త :** ప్రపంచ మాధక ద్రవ్యాల నిషేధం పురస్కరించుకొని సత్తుపల్లి మండలం బీగాగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రపంచ మాదకద్రవ్యాల నిషేధంను పురస్కరించుకొని మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన సదస్సు పోలీస్ శాఖ, కళాశాల ఎన్ యస్ యస్ యూనిట్ కళాశాల యాజమాన్యం వారి సౌజన్యంతోమంగళవారంనిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆఫీసర్ జీవన్ రెడ్డి హైదరాబాద్, సత్తుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ సత్తుపల్లి అబ్కారీ సబ్ ఇన్స్పెక్టర్ హాజరై ప్రసంగించారు. హైదరాబాద్ ఈగల్ ఫోర్స్ అధికారిజీవన్ రెడ్డిమాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం చట్టరీత్యా నేరమని వీటిని వాడిన ఎదుటివారిని వాడమని ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వం వారి ఆదేశానుసారంగా కళాశాలలో విద్యార్థులు వీటిపై అవగాహన లేక వీటి వాడకంపై మక్కువ చూపుతున్నారని గ్రామీణ ప్రాంతంలో వీటిపై సరైన అవగాహన లేనప్పటికీ స్నేహితులు, బంధువులు ఇతర పరిచయస్తుల ద్వారా విద్యార్థులు మాదకద్రవ్యాలపై ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇలా ఆకర్షితులవడం తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారి తల్లిదండ్రులపై పడి వారి కుటుంబం మొత్తం విచ్ఛిన్నం అవుతుందని జరుగుతుందని చెప్పారు. ఎంపీడీఓ సిహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ



చిన్ననేరమైన, పెద్దనేరమైన తమ పేర్లు పోలీస్ స్టేషన్ ఎఫ్ఐఆర్లో నమోదు అయినచో గవర్నమెంట్ జాబ్స్ రాకుండా ప్రైవేట్ జాబ్స్ లో కూడా జాయిన్ అవ్వడానికి తమ ప్రాంతంలో ఉన్న పోలీస్ స్టేషన్ ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతే జాబ్స్ లో జాయిన్ అవ్వడం జరుగుతుందని చెప్పారు. కావున విద్యార్థి దశలోనే గొడవలకు, తగాదాలకు, సైబర్ నేరాలకు వెళ్ళవద్దని హితవుపలికారు.సత్తుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ మాట్లాడుతూ మీ జీవితాలు బాగుపడాలంటే మీ పేరు పోలీస్ స్టేషన్లో నమోదు కాకుండా చూసుకునే బాధ్యత మీపై ఉందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ సమాజంలో మీకు మంచి గౌరవం దక్కాలంటే మాదకద్రవ్యాలపై దూరంగా ఉంటూ విలువలతో కూడిన విద్య నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కాకర్ల రేవతి, బెజవాడ రాధా, కళాశాలసెక్రటరీ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డికళాశాలసైన్స్ హ్యూమానిటీ స్విభాగాధిపతి(ఎస్ హెచ్)డాక్టర్:షేక్.మీరాసాహెబ్ , వార్డు నెంబర్ కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు, అన్నీ ఇంజనీరింగ్బ్రాంచీల విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లుసుపాటి.సీతారాములు ,ఫ్యాకల్టీ మెంబర్స్,కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ

**కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయాన్ని మంగళవారం అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. మున్సిపల్ కొత్త భవనం, కొత్త డంపింగ్ యార్డ్, వాటర్ ఫిల్టర్ బెడ్ తదితర అంశాలను గౌరవ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి దానికి తగిన నిధులు కేటాయించాలని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఈ సందర్భంగా కోరారు. ఈ అంశాలపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..

### యువతకు డీఎస్పీ శివంనాయుడు పిలుపు

### ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో ;;

### భాగంగా విద్యార్థులకు అవగాహన

కూసుమంచి, మార్చి 24 (ప్రభాతవార్త) :

విద్యార్థి దశనుంచే డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శివంనాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99రోజులు నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా మంగళవారం కూసుమంచి, నాయకన్ గూడెం, నర్సింహులగూడెం గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ ల ఆధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో డీఎస్పీ, ఎంఈవో, ఎంపీవో, ఎస్సై, ఎక్సైజ్ ఎస్సై తదితరులు విద్యార్థులకు మత్తు పదార్థాలపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివంనాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి ఒక్కసారి అలవాటు పడితే మరణమే ఆఖరు అని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. స్కూల్ స్థాయిలో విద్యార్థులకు అవగాహన ఉంటే రేపు భవిష్యత్తులో కళాశాల స్థాయిలో స్నేహాలవల్ల పార్టీలు, పబ్బులు, క్లబ్బులు, రెస్టారెంట్లు, మత్తు పానియాలు, మత్తు పదార్థాల వరకు వెళతారని, అందుకోసమే ముందస్తుగా విద్యార్థిస్థాయిలో అవగాహన ఉంటే భవిష్యత్తు బంగారంలా మార్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, నిర్మూళన విషయంలో ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుందని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలతో పట్టు పడితే 20సంవత్సరాలు జైలుశిక్ష పడుతుందని, బెయిల్ మంజూరు కాకుండా పీడీయాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఒకవేళ మన పరిసరాలలో ఎవరైనా అల్లరి మూకలు, డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడుతున్నారని, సరఫరా చేస్తున్నారని సమాచారం తెలిస్తే ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ 1908కు కాల్ చేసి సమాచారం ఇస్తే మీ వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. వెంటనే మా టీం అక్కడకు చేరి నిఘా వేసి పట్టుకుని కటకటాలపాలు చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీవో రాజారావు మాట్లాడుతూ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటే వారి భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా యువతతో కలిసి "డ్రగ్స్ కు నో చెప్పి.. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి, కూసుమంచి ఎస్సై నాగరాజు, ఎంపీవో రాజారావు, ఎక్సైజ్ ఎస్సై హేమలత, కూసుమంచి అదనపు ఎస్సై దివ్య, గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండా క్రిష్ణవేణి, ఈ కార్యక్రమంలో మండల గ్రామ సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## ఏప్రిల్ 1న ఐదో బ్యాచ్ ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం!!

### ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి

నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:

ఏప్రిల్ 1వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదవ బ్యాచ్ ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరు రామారావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలకు పైగా సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెల ఉచిత వైద్య శిభిరంతో పాటు కుట్టు మిషన్ శిక్షణ, ఉచిత కంప్యూటర్ శిక్షణను విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిభిరంలో ఇప్పటికే వేలాది మంది ప్రజలకు తాము ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్యులచే అవసరమైన వైద్య సేవలను అందించడంతో పాటు ప్రతి నెల రూ.100లకే బిపి, షుగర్, గ్యాస్ట్రిక్ మందులను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం వైద్యం అత్యంత ఖరీదైన నేపథ్యంలో పేదలకు అధునాతనమైన కార్పొరేట్ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ఎంతో మంది పేద విద్యార్థులు, యువత ఉపాధి అవకాశాలను పొందుతున్నారన్నారు. తాము అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణ ద్వారా యువత జీవితాలలో మంచి మార్పుకు శ్రీకారం చుట్టి ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదవకాశాన్ని చదువు మానేసి కూలి పనులకు వెళుతున్న యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 26న నూతక్కి వెంకటరత్నం రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యుల సహకారంతో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మునుపటిలాగే చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చలివేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య ప్రారంభిస్తారన్నారు. రానున్న కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు అవసరమైన ప్రణాళిక కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9490098225, 9849013455, 99495 92544, 903087480 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కట్టేకోల వెంకటేశ్వర్లు, రచ్చ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ఫలితాల్లో 'ఆజాద్' జయభేరి..

### 35 మంది పరీక్ష రాస్తే 34మందికి సీట్లు

### హర్షం వ్యక్తం చేసిన ఆజాద్ యాజమాన్యం

### కోచింగ్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు

కూసుమంచి, మార్చి24 (ప్రభాతవార్త) :

గురుకు పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. గతనెలలో వెలువడిన నవోదయ ఫలితాలలో 24 సీట్లు సాధించిన ఆనందం మరువక ముందే మంగళవారం విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు చదువుతున్న 35మంది విద్యార్థులలో 34మంది సీట్లు సాధించి తమ విద్యార్థులు జయభేరి మోగించి జయహో ఆజాద్ అని చాటి చెప్పారని తెలిపారు.ప్రముఖ పాఠశాలల్లో సీట్లు కైవసం..తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన 35మంది విద్యార్థులకు 34మంది రాష్ట్రంలోని ప్రముఖ గురుకుల పాఠశాలలైన సర్వేల్, చౌటుప్పల్, ఏన్మూర్, బూర్గంపహాడ్, వైరా, ముదిగొండ, రఘునాథపాలెం తదితర గురుకులాలలో సీటు సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ ఈ ఘనతకు కారణమైన తమ పాఠశాలలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తు ఫణంగా పెట్టి మాకు అప్పగించిన తల్లిదండ్రులకు వినమ్రంగా అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ విజయం వెనుక విద్యార్థుల కఠోర శ్రమ, యాజమాన్యం అకుంఠిత కార్యదక్షత తోడైతేనే ఇదంతా సాధ్యమైందని కొనియాడారు. ఈ విజయ పరంపర రాబోయే విద్యాసంవత్సరానికి కూడా ఇలాగే కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## సామ్రాజ్య వాదాన్ని ఎదుర్కోవాలంటే విప్లవాత్మక ప్రతిఘటనే మార్గం.

### సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు: కంట నాగేశ్వరరావు.

తిరుమలాయపాలెం, మార్చి24(ప్రభాత వార్త)

భగత్ సింగ్ తన ప్రాణాలను త్యాగం చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని సవాల్ చేసినట్లు,ఆయన విప్లవాత్మక ఆలోచనల దేశ స్వతంత్రానికి చేసిన అపార త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత విప్లవ మార్గం నడవాలని సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కంట నాగేశ్వరరావు పిలుపుచ్చారు.మంగళవారం పిండిప్రోలు గ్రామంలో పి వై ఎల్ ప్రగతిశీల



యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సభను నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలో కూడా సామ్రాజవాదా శక్తులు కొత్త రూపాల్లో కొనసాగుతున్నాయని, ముఖ్యంగా అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలు ఉన్న సారాంశం దేశ ఆర్థిక సోలంబనకు ముప్పుగా మారుతున్నాయని ఆయన వివరించారు. అంతర్జాతీయ పరిస్థితులపై స్పందిస్తూ ఇరాన్ పై ఇజ్రాయిల్ మరియు అమెరికా కలిసి ఏకపక్ష దాడులు నిర్వహిస్తున్న విధానాన్ని ఖండించారు. సామాజిక న్యాయం సమానత్వం కోసం పోరాటాలను బలోపేతం చేయాలని సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమాలను వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈనాటి యువతరం ఎదుర్కొంటున్న సంక్షోభాలను ప్రోత్సహిస్తూ యువతను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ప్రతిఘటించారు. భగత్ సింగ్ చూపిన మార్గాన నేటి యువత దిశా నిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కార్యదర్శి పులుపు వెంకటస్వామి, రాయిండ్ల వినోద్, పరికిపల్లి మధు,మెట్టు రవి,బోస్ నవీన్మ,హేందర్, రవి, నరేష్ ,రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాన్ని పాడు చేసుకోవద్దు

### అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) జి. ప్రసాదావు వెల్లడి

నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:

యువకులు డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాన్ని పాడు చేసుకోవద్దని అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) జి. ప్రసాదరావు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి, చెన్నారం, మంగాపురంతండా తదితర గ్రామాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులలో పాల్గొన్న జి. ప్రసాదరావు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. డ్రగ్స్ నిరోదానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ కు ఎడిట్ కావోద్దని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీం డీసీపీ లక్ష్మి, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరపతిరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కూసుమంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం. యర్రయ్య, ఎంఈఓ బి. చలపతిరావు, వివిధ గ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి






**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సిడిపిఓలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి**

**ఆర్.బి.ఎస్.కే. వైద్యుల ద్వారా సామ్, మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ**

**అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం అర్బన్, మార్చి24 (ప్రభాతవార్త)**

అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సి.డి.పి.ఓ, అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్, మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిరక్ష్యంల్ల ఎట్టి పరిస్థితుల్లో సహించమని, భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు, బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని, ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్, మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్.బీ.ఎస్.కే. వైద్యులు పంపుతున్నామని, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే. వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్, మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని, అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్, మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిల్లలందరికీ ఆభా, ఆధార్, అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఉత్సవాల ఏర్పాట్లలో వేగం పెంచాలి

**ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత**

**పనులలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలి**

**పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాచలం, ప్రభాతవార్త**

భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామనవమి, 28న మహా పట్టాభిషేకం ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఉత్సవాలకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లలో వేగం పెంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి లోపాలు లేకుండా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన భూమి పూజ, శిలాఫలకం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులలో ఆలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలు, వేదికలు, భక్తులకు కూర్చునే సదుపాయాలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, వైద్య సదుపాయాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలమని, ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు .ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, దేవస్థానం ఈవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈవో, వివిధ శాఖల అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్‌లో అడ్మిషన్ల దందా

**విద్యార్థులే లక్ష్యంగా కార్పొరేట్ వేట!**

**కమిషన్ల కోసం పీఆర్‌వోల ప్రదక్షిణలు**

**టీచర్లపై అడ్మిషన్ల టార్గెట్లు**

**విద్యాశాఖ సీరియస్!**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

విద్యా సంవత్సరం ఇంకా ముగియకముందే బూర్గంపహాడ్ మండలంలో అడ్మిషన్ల సందడి మొదలైంది. అయితే ఇది విద్యాబోధన గురించి కాక, అడ్మిషన్ల ఖిఅమ్మకంకొనుగోలుఖి వ్యవహారంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాల్వంచ, కొత్తగూడెం, భద్రాచలం వంటి ప్రాంతాల నుండి సుదూర ప్రాంతాల వారు సైతం కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు గ్రామాల్లో తిష్టవేసి, విద్యార్థుల కోసం వింత పోకడలకు తెరలేపుతున్నారు.

**మార్కెట్ వస్తువులుగా విద్యార్థులు?**

తమను తాము పీఆర్‌వోలుగా చెప్పుకునే వ్యక్తులు, కమిషన్ల ఆశతో ఇంటింటికీ తిరుగుతూ




తల్లిదండ్రులను ప్రలోభపెడుతున్నారు. ఒక్కో విద్యార్థిని చేర్పిస్తే ఇంత మొత్తం కమిషన్ ఇస్తామనే ఒప్పందాలు కార్పొరేట్ సంస్థల మధ్య నడుస్తున్నట్లు సమాచారం. ఇది విద్యా రంగంలో నైతిక విలువల పతనానికి దారితీస్తోందని విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎండల్లో టీచర్ల తిప్పలు.. టార్గెట్లు తప్పవా?**

కొన్ని ప్రైవేటు పాఠశాలలు తమ ఉపాధ్యాయులను సేల్స్ మెన్‌లుగా మారుస్తున్నాయి.

**ఒత్తిడి:**

పాఠశాల సమయం ముగిశాక, ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో తిరగాలని యాజమాన్యాలు ఆదేశిస్తున్నాయి.

**కండిషన్లు:**

"ఇన్ని అడ్మిషన్లు తెస్తేనే జీతం పెంపు" అంటూ టార్గెట్లు విధిస్తుండటంతో, ఉపాధి కోల్పోతామనే భయంతో టీచర్లు అస్వస్థతకు గురవుతున్నా క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు.

దుష్ప్రచారం దోపిడీఅడ్మిషన్ల కోసం కొన్ని సంస్థలు పోటీదారు పాఠశాలలపై లేనిపోని అపవాదులు వేస్తూ తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. సదుపాయాల పేరుతో భారీగా డొనేషన్లు, అడ్మిషన్ ఫీజుల వసూళ్లకు పాల్పడుతుండటం మధ్యతరగతి కుటుంబాలకు పెను భారంగా మారింది. "ఇంటింటికి వెళ్లి అడ్మిషన్ల కోసం ఒత్తిడి చేయడం నిబంధనలకు విరుద్ధం. ఇలాంటి ఫిర్యాదులు వస్తే సదరు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటాం." మండల విద్యాధికారి ఎదుసింహారాజు తల్లిదండ్రుల డిమాండ్‌కమిషన్ల దందాకు అడ్డుకట్ట వేయాలని, విద్యాశాఖ తక్షణమే జోక్యం చేసుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని బూర్గంపాడు మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. చదువును వ్యాపారంగా మార్చే సంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరుతున్నారు.

## లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన వైరా ఎంబిఐ వరప్రసాద్

**వైరా టౌన్ మార్చి 24 (ప్రభాతవార్త)**



వైరా రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీఅరెస్టులను రమేష్ తో పాటు సిబ్బంది దాడులు నిర్వహించారు. కార్యాలయంలో ఎంవిఐ వరప్రసాద్, అసిస్టెంట్ రాజశేఖర్, ఇటుక బట్టి వ్యాపారి నుంచి 24 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకొన్నారు. కారులో అనధికారికంగా ఏజెంట్ ద్వారా తీసుకున్న 50వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకున్న కేసులో ఎంవిఐ వరప్రసాదను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ రాజశేఖర్ పరారు కావడంతో అతని పట్టుకునేందుకు ఏసీబీ సిబ్బందికి అప్పజెప్పారు. కార్యాలయంలో ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నామని ఏసిబి రమేష్ తెలిపారు. ఖమ్మంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఇంటిపై సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన ఎం వి ఐ ను అసిస్టెంట్ను వరంగల్ కోర్టుకు తరలిస్తామని తెలిపారు.

## చీమలపాడు ఎంఎల్ హెచ్పీకి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు

**కారేపల్లి, మార్చి 24 : ప్రభాతవార్త**

వంద రోజుల ఖిటీబీ ముక్త్ భారత్అభియాన్ఖి ప్రచారంలో భాగంగా క్షయవ్యాధి నిర్ధారణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు సింగరేణి




మండలం ఎం ఎల్ హెచ్ పి విధులు నిర్వహిస్తున్న చిట్టి పోగు కళ్యాణికి బెస్ట్ డిస్ట్రిక్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డుఖి లభించింది. జిల్లా కేంద్రంలోని డిటిసి కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్ఐ వేణుమాధవ్, జిల్లా టీబీ నివారణ అధికారి సుబ్బారావు చేతుల మీదుగా ఆమెకు అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు. ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న కళ్యాణిని మండల వైద్యాధికారులు సురేశ్, శ్రేష్ఠ సాఫల్య, రత్న మనోహర్, హెల్త్ సూపర్వైజర్లు, తోటి సిబ్బంది అభినందించారు.

## సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలి.

**కారేపల్లి మార్చి 24 ప్రభాతవార్త**

2029 వరకు దేశం లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సింగరేణి మండల కేంద్రాన్ని




నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కారేపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూసింగరేణి గ్రామం సమీపంలో మొట్టమొదటగా బొగ్గు బయటపడగా, సింగరేణి గ్రామం పేరునే తన సంస్థకు పెట్టుకున్న సింగరేణి కాలరీస్ సంస్థ దేశవ్యాప్తంగా బొగ్గును వెలికితీస్తుండడంతో ఈ గ్రామం పేరు దేశవ్యాప్తంగా పేరు వచ్చిందన్నారు.సింగరేణి సంస్థ కు పుట్టినిల్లు అయిన సింగరేణి గ్రామాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి గ్రామం పేరుతోనే నియోజకవర్గం ఏర్పాటు చేయాలని గత నాలుగు దశాబ్దాల ప్రజల కలను ప్రస్తుత పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 శాసనసభ రెండు లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా, నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా ఖమ్మం జిల్లాకు మరో రెండు నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి పేరుతో శాసనసభ నియోజకవర్గాన్ని సింగరేణి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. సింగరేణి కామేపల్లి రఘునాధపాలెం మూడు మండలాలతో కలిపి లేదా సింగరేణి కామేపల్లి ఏన్కూరు ఈ మూడు మండలాలను కలిపి సింగరేణి కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత అభివృద్ధితోపాటు ఎంతో చారిత్రక నేపద్యం ఉన్న సింగరేణి గ్రామానికి సముచిత న్యాయం జరిగినట్లు అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకేనా సింగరేణి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు కూడా సహకరిస్తే నియోజకవర్గ ఏర్పడుతుందని స్థానికులు భావిస్తున్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి.

**విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి.**

**ఈగల్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ కే.హేమారాణి.**

**విద్యార్థులు నిర్దేశించుకుని చదవాలి..**

**విఎం బంజర సీఐ ముత్తు లింగం.**

**మాదక ద్రవ్యాలపై ర్యాలీ..**

**ప్రధాన సెంటర్లో మానవహారం**

**.ఏన్కూరు,మార్చి 24, ప్రభాత వార్త :**

గంజాయి..మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని..వీటిని నిర్మూల నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈగల్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ కే.హేమా రాణి పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని కమ్మవారి కళ్యాణ మండప ములో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా..ఎస్ఐ నార బోయిన సం ధ్య ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం పిల్లల భద్రత..డ్రగ్స్ కు అడ్డు కట్ట పై అవగాహన సదస్సు నిర్వహించారు.మాదక ద్రవ్యాలు వద్దు..జీవితమే ముద్దు అంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ సర్కిల్ ఇ న్స్ పెక్టర్ హేమారాణి మాట్లాడుతూ..డ్రగ్స్ రహిత సమాజానికి విద్యార్థులుకృ షియాలని ఆమె అన్నారు.మాదక ద్రవ్యాలలో వివిధ రకాలు ఉన్నాయని..వీ టిని అలవాటు పడి..విద్యార్థులు..యువకులు..చదువులు వదిలి సర్వస్వం కోల్పోతున్నారని ఆమె అన్నారు.మంచి సమాజ నిర్మాణం..మంచి వ్యక్తుల వ ల్లనే సాధ్యమవుతుందని..గంజాయిని తరిమికొట్టడానికి సమిష్టి కృషి ప్రయ త్నం కొనసాగించాలని ఆమె పిలుపు నిచ్చారు.తెలంగాణను డ్రగ్స్ రహిత రా ష్ట్రంగా మల్చడానికి తెలంగాణలోని అన్ని వర్గాల. ప్రభుత్వ సంస్థల సహకార ముతో మన ప్రభుత్వం యావత్తు తెలంగాణ ప్రజలను చైతన్య వంతులు చే స్తుందని ఆమె అన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం..యువత నడుము కట్టాలని ఆమె సూచించారు.జీవితం ఆనందమయం కావాలంటే..ఆరోగ్యకరమైన అ లవాట్లు అ లవర్చుకోవాలని ఆమె అన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆమె కోరారు.మత్తు పదా ర్థాలపై పోరాటం మనతోనే ప్రారంభం కావాలని..డ్రగ్స్ నుండి మీ స్నేహితులు కుటుంబ సభ్యులు..పాఠశాలలు..కళాశాలలు..సమాజాన్ని రక్షి ంచేందుకు 19 08 నెంబర్ కు కాల్ చేయాలని ఆమె కోరారు.శక్తిలో జీవమున్నది..బలహీను డు జీవస్మృతుడు..అందుకే శక్తివంతమైన ఉపయోగకరములైన ఆలోచనలు అలవాట్లు చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని..జీవితం ఆనందమయం కా వాలంటే..ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని ఆమె అన్నారు.యు వత మాదక ద్రవ్యాలు ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసు కోవద్దని ఆ మె పేర్కొన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం..భవిష్యత్తు..కుటుంబ జీవితం పై..వచ్చే ప్రమాదాలు గురించి ఆమె వివరించారు.

**విద్యార్థులు లక్ష ్యం నిర్దేశించుకుని చదవాలి.**
**విఎం బంజర సిఐ ముత్తులింగం.**

విద్యార్థులు లక్ష ్యం నిర్దేశించుకుని చదవాలని..మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విఎం బంజర సీఐ ముత్తిలింగం అన్నారు.ఈ సందర్భంగా ముత్తి లింగం మాట్లాడుతూ..గ్రామాలలో ఎవరైనా గంజాయి..లేదా ఇతర మత్తు ప దార్థాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని ఆయన కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలోని యువత ఆటపాటల వైపు మళ్ళాలని..చెడు అలవాట్లకు దూరంగా ఉండి స మాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.చ దువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణ తో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ యన సూచించారు. అనంతరం కమ్మ వారి కళ్యాణ మండపం నుండి ర్యాలీ గా బయలు దేరి నినాదాలు చేసుకుంటూ..ప్రధాన సెంటర్ వరకు చేరుకొని మానవహారం కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.అదే విధంగా గుడ్ న్యూస్ స్కూల్..తిమ్మరాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..జన్నారం గ్రా మాల లో ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారబో యిన సంధ్య,ప్రభుత్వ ప్రాథమిక వైద్యా ధికారి డాక్టర్ భూక్యా రాములు,మండ ల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి,వ్య వసాయశాఖ అధికారి నరసింహారావు, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శ్రీనివా సరావు,తెలంగాణ రా ష్ట్ర గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేము రాజు,బాలికల హైస్కూల్ ఉపాధ్యాయులు నాగమణి,జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవ రావు,సర్పంచులు,ఉపసర్పంచులు, వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు,వివిధ పాఠశాలల విద్యార్థులు,పోలీస్ సిబ్బంది,ఆశావర్కర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,గ్రామస్థులు తదితరు లు పాల్గొన్నారు.



## రామాలయానికి మాజీ ఎంపిటిసి డీజే బాక్స్ వితరణ

**కారేపల్లి మార్చి 24 ప్రభాతవార్త**

సింగరేణి మండలం మాదారం గ్రామంలో గ రామాలయానికి డిజిటల్ సెన్సార్ డీజే బాక్స్ మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు వితరణగా మంగళవారం అందజేశారు. గతంలో రామాలయానికి సంబంధించి 3 లక్షల రూపాయల వ్యయంతో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకరించిన విషయం విధితమే. వివిధ కార్యక్రమాలకు ఇబ్బంది అవుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ13500 రూపాయల వ్యయంతో డీజే బాక్సు లు అందజేశారుఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు నాయకులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం ఉండాలి

**ఆర్ అండ్ బి ఈ ఈ**

**కారేపల్లి మార్చి 24 ప్రభాతవార్త**

సీసీ రహదారి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరగాలని ఆర్ అండ్ బి ఈ ఈ ఎం పవార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో రైల్వే గేట్ వరకు నిర్మాణంలో ఉన్నసీసీ రహదారి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలవర్టు ప్రక్కన జరిగిన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా రహదారి పనులు జరగకపోతే బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించారు. వాటర్ క్యూరింగ్ సక్రమంగా ఉండాలని పనులు నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ ది అన్నారు. రహదారికి సంబంధించి పెండింగ్ పనులు నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏ ఈ ప్రవీణ్వర్క్ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి గ్రామ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**గ్రామ సభలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్**

**ఇనుగుర్తి, మార్చి 24, ప్రభాతవార్త:**

ఇనుగుర్తి మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, అందరి భాగస్వామ్యంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న దీర్ఘకాలిక, తక్షణ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ్మకాంత్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయ వ్యయాల నివేదికను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను నేరుగా సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని, పారిశుధ్య నిర్వహణలో పాలకవర్గం, అధికారులు ఎలాంటి నిరక్ష ్యం వహించవద్దని సూచించారు. దోమల బెడద నివారణకు గ్రామంలో ప్రారంభించిన ఫాగింగ్ ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయిందని, దానిని తక్షణమే కంప్లీట్ చేయాలని ప్రజలు కోరారు. ఇనుగుర్తి నుంచి అన్నారం వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణంపై సభలో ప్రత్యేక చర్చ జరిగింది.

# వృత్తి కే వన్నెతెచ్చిన డాక్టర్లు నెల్లూరి చందన, గుంపుల శిరీష

**విశిష్టంగా అందించిన సేవలు మరువలేనివి**

**ఉన్నత వైద్యంలో ఇరువురు స్థానం పొందడం అభినందనీయం**

**అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందూ నాయక్, డిఐఓ డాక్టర్ ప్రదీప్ బాబు**

**బదిలీపై వెళ్తున్న డాక్టర్లను ఘనంగా సన్మానించిన వైద్య సిబ్బంది, గ్రామస్తులు**

*కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్ల పాటు బాధ్యతాయు తంగా సమర్థవంతంగా విధులు నిర్వ హించి రోగులు,ప్రజలకు విశిష్ట వైద్య సేవ లు అందించి డాక్టర్ల వృత్తికే డాక్టర్లు నెల్లూరి చందన,డాక్టర్ గుంపుల శిరీష వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందూ నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రదీప్ బాబు, ఎన్ సి డి, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ దుర్గ అన్నారు.ఇరువురు వైద్య అధికారులు చందన, శిరీష ఉన్నత వైద్యంలో స్థానం సంపాదిం చి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా మంగ ళవారం వైద్యశాలలో నిర్వహించిన వీడ్కో ల్ సభలో వారు పాల్గొని ప్రసంగించారు.శాలువా కప్పి సత్కరించి వారి సేవలను ప్రశంసించారు.వైద్య సేవలను, అంకిత భావాన్ని కొనియాడారు.పీజీలో సీటు సాధించినందుకు వారిని అభినందించా రు.ఈ సందర్భంగా కామేపల్లి ఫార్మసీ ఆఫీ సర్ కొత్తపల్లి కృష్ణారావు తాను వ్రాసిన ఇ ద్దరు వైద్యాధికారుల పేరు మీద అక్షర కవితలను చదివి జ్ఞాపికగా బహుకరిం చారు.అదే విధంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, జర్నలిస్టులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.పండుగ వాతావరణం లో జరిగి న ఈ వీడ్కోలు కార్యక్రమంలో హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, కారేపల్లి డాక్టర్ రత్న మనోహర్, సీనియర్ జర్నలిస్టులు కోటగిరి రాము, చిలుముల రమేష్, షేక్ ఇబ్రహీం, కొర్ర గోపి, తెల్లబోయిన రాము, బండి గురునా థం, స్టాఫ్ నర్స్ పుష్పలత, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, డిపిఎంఓ కృష్ణ, హెల్త్ సూపర్వైజర్లు శ్రీనివాస్, నరేందర్, హెల్త్ అసిస్టెంట్లు గోవింద తిరుమలయ్య, శ్రీను, రాంబాబు, సుధాకర్, శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు తులసి, రమాదేవి, సునీత, చిన్ని, నాగేంద్రమ్మ, వెంకటరమణ, ఉష,ఎల్ టి కల్లూరు ఉమామ హేశ్వరరావు, 108 ఈ ఎంపీ బొల్లు లింగమూర్తి, పైలట్ పోతనబోయిన సుధాకర్ తదితరులు పాల్గొని డాక్టర్లను సన్మానించి వారి సేవలను కొనియాడటం జరిగింది.



# పరిసర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ యాకయ్య

*నరసింహుల పేట మార్చి 24 ప్రభాతవార్త*

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మండల కేంద్రం సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దోమల నియంత్రణలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వీధి వీధిన దోమలు నియంత్రణ కోసం ఫ్లాగ్ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు తమ బాధ్యత తీసుకొని ముందుకు వెళితే గ్రామాన్ని ఆదర్శవంతంగా పాలకవర్గం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సాగునీటి సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కలిసిన విప్ డాక్టర్ రామచంద్రనాయక్

*నరసింహుల పేట మార్చి 24 ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రజల రైతుల అవసరాల నిమిత్తం వేసవికాలంలో ఎలాంటి త్రాగునీటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా డోర్నకల్ నియోజకవర్గానికి ప్రత్యేకమైన చొరవ తీసుకొని త్రాగు సాగునీరు సమస్యను పరిష్కరించాలని మంగళవారం హైదరాబాదులోని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని మంత్రిని వేడుకున్నారు.

## ఆశా వర్కర్ల హామీలను వెంటనే పరిష్కరించాలి

**సిపిఎం జిల్లా నాయకులు గునుగంటి మోహన్**

*నరసింహుల పేట మార్చి 24 ప్రభాతవార్త*

చాలీ చాలని వేతనాలతో కుటుంబం పోసిన భారంగా ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తూ అనేక కుటుంబ ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ ముందు ఆందోళన చేపట్టారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందులయాకు నాయకులు ఉస్మాన్ ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల స్థాయి లో జరిగే కబడ్డీ పోటీలకు పెద్ద మెత్తంలో జట్టులు పాల్గొన్నారు. నేలకొండపల్లి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించటం వలన వారిలో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. యువత, విద్యార్థులకు చదవు తో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న యువత క్రీడల పట్ల ఆసక్తి ఉందని గ్రహించినట్లుఆయన చెప్పారు. నేలకొండపల్లిలో మిని స్టేడియం ఏర్పాటుకు తన వంతుగా అవసరమైన సహాయం చేస్తానని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టి కి తీసుకెళ్లి ఏర్పాటు కు కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ స్థాయి లో నాలుగు జిల్లాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కోడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజిని, మామిడివెంకన్న, పసుపులేటి ఉపేందర్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, దోసపాటి శేఖర్, రాయపూడి రోహిత్, జెర్రిపోతుల సత్యనారాయణ, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కడియాల నరేష్, నల్లాని మల్లిఖార్జునరావు, వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, ప్రజలు పాల్గొన్నారు.



# డ్రగ్స్ జోలికి వెళ్లి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**సమాజాన్ని నాశనం చేసే వినాశక శక్తి**

**డ్రగ్స్ డ్రగ్స్ కు దూరంగా ఉండి సంతోషకరమైన జీవనాన్ని గడపాలి**

**ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బి.పుష్పన్ కుమార్ , ఎస్సై పి.శ్రీకాంత్ పిలుపు**

*కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

డ్రగ్స్ జోలికి వెళ్లి నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈగల్ ఫోర్స్ డి.ఎస్.పి బి. పుష్పన్ కుమార్, ఎస్సై పి.శ్రీకాంత్, తాసి ల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంఈఓ జి.వెంక ట్, ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మి ్మ యువత ను కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో మంగళవారం మండల కేంద్ర మైన కామేపల్లి లో డ్రగ్స్ నియంత్రణ కోరుతూ గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.యువజనులు, విద్యార్థులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీ య పక్షాల నాయకులు, పోలీసులు, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయు లు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు డ్రగ్స్ కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.డ్రగ్స్ కు వ్యతి రేకంగా రూపొందించిన ప్రచార పోస్టర్లనుఆవిష్కరించారు.కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు ప్రసం గించారు.డ్రగ్స్ అనేది సమాజాన్ని నాశనం చేసే ఒక వినాశక శక్తి అని పేర్కొన్నారు.నే టి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలలో డ్రగ్స్ ఒకటని,దాని వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాల ను నాశనం చేసుకుంటున్నారన్నారు.డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడమే అందరి లక్ష ్యం కావాలన్నారు.డ్రగ్స్ మహ మ్మారిని తరిమికొట్టడం,డ్రగ్స్ బారిన పడి న వారికి విముక్తి కలిగించడమే లక్ష ్యమని అన్నారు.పోలీస్ శాఖ,ఈగల్ ఫోర్స్ ఆధ్వ ప్రజలకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల రవాణా, విని యోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు.మత్తు రహిత సమాజం కోసం యువత నడుం బిగించా లని అన్నారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మా ణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పి లుపునిచ్చారు.వ్యసనాలకు దూరంగా ఉం డి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాల ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు అజ్మీర నాగమణి, అజ్మీర బన్సీలాల్,ఐసిడిఎస్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి ్మ,డాక్టర్ నెల్లూరి చందన, రాజకీయ పక్షాల నాయకులు గింజల నరసింహారెడ్డి, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర హరినా యక్, బి.శ్రీను,దీవెల రంగయ్య, అంతోటి అచ్చయ్య,పంచాయతీ కార్యదర్శి నర సింహ, ఏనూటి శ్రీనివాస్, అజ్మీర శివ నాయక్, రాయల లక్ష్మయ్య, లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి, ఉపాధ్యాయులు ఎల్.బాలాజీ, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, నిర్మల, వసంత, సత్యవతి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.కాగా మండల పరిధిలోని కొత్త లింగాల, ముచ్చర్ల, పండితాపురం గ్రామాల్లో కూడా మాదకద్రవ్యాల నియంత్రణ కోరుతూ వాటి వలన కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కార్య క్రమాలను నిర్వహించారు.యువతకు డ్రగ్స్ పై కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్ లు ఇట్టా శ్రీనివాసరావు,జె.లూసీ, దారావత్ అను రాధ, ఉపసర్పంచ్ మేకల మల్లికార్జున్ రావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు,యువజనులు విరివిగా పాల్గొన్నారు.






## కలిసి పోరాడుదాం... టీబీని తరిమికొడదాం..

**- రైటర్ బస్తిలో ప్రపంచ టీబీ దినోత్సవం...**

**- అవగాహన సదస్సులో కార్పొరేటర్ జెల్లీ శ్రీలక్ష్మి**




కొత్తగూడెం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరు టీబీ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అందరి సమిష్టి కృషితోనే టీబీని అంతమొందించవచ్చని 28వ డివిజన్ కార్పొరేటర్ జెల్లీ శ్రీ లక్షీ ్మ అరుణ్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 28వ డివిజన్ రైటర్ బస్తిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ (ప్రపంచ టిబి దినోత్సవాన్ని) పురస్కరించుకొని డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్ అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1882 సంవత్సరం మార్చి 24న డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమయ్యే ఖిమైక్రో బాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ఖి అనే బాక్టీరియాను కనుగొన్నారని తీపి వ్యాధి నిర్ధారణకు సరైన చికిత్సకు ఈ ఆవిష్కరణ చాలా ముఖ్యమైందని దానికి గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 24న అంతర్జాతీయ అక్షయ వ్యాధి దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రజలు ఎలాంటి అపోహలు అనుమానాలు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవగాహన సదస్సులో మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, వైద్య అధికారులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం స్వచ్ఛంద రక్తదాన శిబిరం

పాల్వంచ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త:
తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీస్పెఫ్ తెలంగాణ ప్రత్యేక రక్షణ దళం) ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల సహాయార్థం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 2026లో భాగంగా చేపట్టారు. డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,ఐపీఎస్ మార్గదర్శకత్వంలో,అడిషనల్ కమాండెంట్ పి.కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది.సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రత్యేక రక్షణ దళం,స్థానికులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.కేటీపీస్,తెలంగాణ ప్రత్యేక రక్షణ దళం యూనిట్ 7వ దళ మెయిన్ గేట్ వద్ద మార్చి 25న జరిగిన ఈ శిబిరం ద్వారా తలసేమియా బాధిత చిన్నారులకు సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని అధికారులు అభినందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని పిలుపునిచ్చారు.

## ఉల్వనూరు ఆశ్రమ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ



పాల్వంచ టౌన్, మార్చి 24, ప్రభాతవార్త:
పాల్వంచ మండలంలోని ఉల్వనూరు ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి జి.శ్రీనివాస్,ఎంపీడీవో బొగ్గ నారాయణ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన ఏర్పాట్లను పరిశీలించి,బియ్యం,పప్పు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు.ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు.అలాగే విద్యార్థుల గదుల్లో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, రోజువారీ వండే కూరగాయలు,టిఫిన్ వివరాలతో మెనూ పట్టికను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం గ్రామపంచాయతీ నర్సరీలను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్షి ్మ,వార్డెన్ వీరన్న, ఏపీవో పోరండ్ల రంగా,కార్యదర్శి పరశురాం,క్షేత్ర సహాయకులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన

పెనుబల్లి, మార్చి 24, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఈగల్ ఫోర్స్ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే నినాదంతో పోలీసు శాఖ, ఈగల్ టీం అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు సప్తపది ఫంక్షన్ హాల్, టేకులపల్లి మోడల్ స్కూల్ హై స్కూల్ లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, హాజరై డ్రగ్స్ వినియోగం పట్ల అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్, ఏసిపి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ప్రస్తుత సమాజానికి ప్రమాదకరంగా మారి ప్రధాన సమస్యగా తయారైందని అన్నారు. చెడు స్నేహాలతో మత్తు పదార్థాలకు అలవాటు పడి బానిసలై ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని పాడు చేసుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు అడ్డుకట్ట వేసే తెలంగాణ ప్రభుత్వం చేసే ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. డ్రగ్స్ వినియోగాన్ని అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈగల్ టీం ఫోర్స్ ని 1908 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. డ్రగ్స్ వాడకాన్ని అడ్డుకట్ట వేయడానికి ఈగల్ టీం కి, పోలీస్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి వీఎం బంజర రింగ్ సెంటర్లో మానవహారం గా ఏర్పడి మత్తు పదార్థాలను నిర్మూలిద్దామని నినాదాలతో అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ఈగల్ టీం పోలీసు శాఖ పంపిణీ చేశారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఆటవస్తువులు అందజేత...

**- పాల్గొన్న జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లేనినా**

కొత్తగూడెం, మార్చి 24 ప్రభాతవార్త:






పాల్వంచ మరియు కొత్తగూడెం ప్రాజెక్ట్ ల పరిధిలో పాలకోయతండా మరియు రామవరం 9 అంగన్వాడీ కేంద్రాల కు ఎస్బిఐ పాన్ ఇండియా సిఎస్సార్ యాక్టివిటీస్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యం లో అంగన్వాడీ కేంద్రం లోని చిన్నారులకు ఆటవస్తువులు, జారుడు బల్లలు, వాటర్ఫిల్టర్లు, ఎల్ఈడి టీవీలు, రైస్ కుక్కర్లు, ప్లేట్లు గ్లాసులు ,స్కూల్ బ్యాగులు , వర్క్ బుక్స్, పెన్సిల్స్, కలర్ పెన్సిల్స్ మొదలగు వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమం మిత్రా హోలిస్టిక్ హెల్త్ సొసైటీ , చైర్మన్ హైదరాబాదుకు చెందిన లక్షీ ్మరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ... ఎస్బిఐ పాన్ ఇండియా వారు తమ సిఎస్సార్ నిధుల నుండి ఒక్కొక్క కేంద్రానికి లక్ష రూపాయల విలువైన సామగ్రి ని అందించటం అభినందనీయం అన్నారు . వీటి ద్వారా పిల్లల్లో మేధాశక్తి పెరుగుతుందని మరియు పిల్లలకు స్కూల్ పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సిల్ క్యాంపస్ భావ్ సింగ్ ,రుద్రంపూర్ బ్రాంచ్ మేనేజర్ వెంకట రమణ , సీడీపీఓ లు ప్రసన్న , పద్మశ్రీ కార్పొరేటర్లు శ్యామల , కంచర్ల హిమశ్రీ , అంగన్వాడీ టీచర్లు జ్యోతి , పద్మ , తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పెనుబల్లి, మార్చి 24, ప్రభాతవార్త:



అదనపు కలెక్టర్ శ్రీజ పెనుబల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆమె పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల భవన మరమ్మత్తుల పనులను ఆమె పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, ప్రసూతి విభాగాలను పరిశీలించి హాస్పిటల్లోని ఇన్ పేషెంట్ ఔట్ పేషంట్ల వివరాలను, అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని మౌలిక వసతులను పరిశీలించి ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

తల్లాడ, మార్చి 24, ప్రభాతవార్త:



భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని టియుసిఐ జిల్లాకార్యవర్గసభ్యులుషేక్ లాల్మియా అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల వయసులోనే తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 95 వ వర్థంతి సందర్భంగా తల్లాడ మండల కేంద్రంలో టియుసి ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం షేక్ లాల్మియా మాట్లాడుతూ భారతదేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 23 ఏళ్ల వయసులోనే పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన ఆ మహావీరుల స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజగురు, సుగదేవుల వర్ధంతి సభలను మార్చి 23 నుండి 30 వరకు వాడవాడల జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు. సిహెచ్ నరేష్ రామారావు, గాంధీ, చందు, నాగులు, కృష్ణయ్య, శ్రీను, నరసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వెరిస్క్ అనలిటిక్స్ సహకారంతో గిరిజన పాఠశాలకు అభివృద్ధి వసతులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



హైదరాబాద్ కు చెందిన వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ ఆర్థిక సహకారంతో సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో అయిదు బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. సుమారు రూ. 3.50లక్షల వ్యయంతో ఒక అదనపు తరగతి గది, ఒక వాష్ రూమ్ నిర్మించి విద్యార్థుల వినియోగానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ హాజరై మాట్లాడుతూ గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన కల్పించడం సమాజ బాధ్యత అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్, ఉపాధ్యాయులు, ఇతరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్,సోంపల్లి మధ్య ఉన్న కిన్నెరసాని ఇసుక ర్యాంప్ నుంచి నడుస్తున్న టీఎస్ఎండీసీ ఆన్లైన్ ద్వారా నడుస్తున్న ఇసుక లారీలను బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మంగళవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామం మధ్యలో నుండి పోలీస్ స్టేషన్, బ్యాంకు ,పోస్ట్ ఆఫీస్, అంగన్వాడీ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, హాస్టల్ వసతి గృహాలు ఉండడంతో లారీలతో ప్రమాదం పొంచి ఉందని నిత్యం అవసరం రిత్యా వెళ్లే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని లారీలను అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో పాటు బ్యాంకులకు పోస్ట్ ఆఫీస్ లకు వెళ్లే వృద్ధులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రహదారి మార్గాన్ని మార్చాలని నిరసన వ్యక్తం చేశారు. లారీలను అడ్డుకోవడంతో పూర్తిగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై మేడాప్రసాద్ తన సిబ్బందితో వచ్చి గ్రామస్తులకు నచ్చజెప్పి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఇసుక లారీలను పంపించారు. గ్రామం మధ్యలో



నిత్యం ఏదో ఒక అవసరం పై ప్రజలు వెళుతున్న మార్గంలో ఇసుక లారీలు తిరగటం ప్రమాదమని ఇసుకను తరలించేందుకు మార్గాన్ని మార్చాలని దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రమాదం జరగకముందే ప్రత్యామ్నాయ మార్గాన్ని చూడాలని పలువురు ప్రజా సంఘాలు, నాయకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేస్తారు లేదో వేచి చూడాల్సిందే.

# వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం దాతలు చలివేంద్రాలను ఏర్పాటు చేయటం అభినందనీయం

**బోనకల్, ప్రభాతవార్త :** ఈగల్ ఫోర్స్ ఖమ్మం జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ వి విజయ్ రామ్ కుమార్, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న, ఎంపీడీవో రురావత్ రమాదేవి అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్ గ్రామానికి చెందిన వివి గార్డెన్ ఫంక్షన్ హాల్ అధినేత వెన్నబోయిన వెంకటేశ్వరరావు, బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు షేక్ మీరా సాహెబ్, బోనకల్ గ్రామానికి చెందిన బోడ యోగి మండల కేంద్రంలో మూడు ప్రధాన సెంటర్లలో వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఈగల్ ఫోర్స్ ఖమ్మం జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ వి విజయ్ రామ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో రురావత్ రమాదేవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ముగ్గురు దాతలు ముందుకు వచ్చి ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయటం మంచి శుభ పరిణామం అన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతల చెరువు కోటేశ్వరరావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కిలారు సురేష్, మధిర డిప్యూటీ డిఆర్ఓ నిమ్మ తోట వెంకటలక్షి ్మ, ఉప సర్పంచ్ బానోతు కొండ, బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పంతంగి రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ టి స్వర్ణమార్తమ, బోనకల్ మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ఉపకేంద్రం , విద్యుత్ లైన్ పనులు వేగవంతం చేయండి

– విద్యుత్ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వంగూరి. మోహన్ రావు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిరునోముల, బ్రాహ్మణపల్లి గ్రామాలలో గల నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలను, నూతన విద్యుత్ లైన్లను వేగవంతంగా పనులు పూర్తి చేయాలని టిజి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వంగూరి మోహన్ రావు, విద్యుత్ అధికారులకు సూపరిటెండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజనీర్ తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ నూతన విద్యుత్ ఉప కేంద్రాలను విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సాంకేతిక అంశాలపై చర్చించడం, భద్రతా ప్రమాణాలు పాటించడం మరియు పనుల అమలును వేగవంతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా



చర్చించారు. అన్ని సంబంధిత అధికారులు మరియు వెండర్లు సమన్వయంతో పనిచేసి, పనులను త్వరగా పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ టి. సురేందర్ ,ఖమ్మం జిల్లా సూపరిటెండెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసా చారి, డివిజనల్ ఇంజనీర్స్ ఎం ఆర్ టి బద్రు పవర్ , వెంకటేశ్వరరావు, మధిర డివిజనల్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు, ఏడీఈలు ఎ.కిరణ్ కుమార్, బోనకల్ వైవీ ఆనంద్ కుమార్, ఏఈ టి. మనోహర్ పాల్గొన్నారు.

# పాదరక్షలు వితరణ చేసిన ఎన్నారై వెంకట్రావు

బోనకల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముష్టికుంట్లలో గల రెండు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 50 మందికి పాదరక్షలు బహుకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎన్నారై జాస్తి వెంకట్రావు ఆర్థికంగా సహకరించి పాదరక్షలను అందజేశారు. ఈ పాదరక్షల పంపిణీ కార్యక్రమ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, మరియు గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు గారి చేతుల మీదగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ముష్టికుంట్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఐ ఇ ఆర్ పి రేగళ్ల పుల్లారాణి విద్యార్థులు ఎండకు చెప్పులు లేకుండా పడుతున్న ఇబ్బందులు చూసి ఎన్నారై వెంకట్రావు తో మాట్లాడి విద్యార్థులకు పాదరక్షలు అందజేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సు దృష్ట్యా ఇలాంటి



సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో అభినందనీయమని అన్నారు. పాదరక్షలు పిల్లలకు చక్కగా ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు సహాయం అందించడంలో ఎన్నారై జాస్తి వెంకట్రావు గారి సేవా భావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సునీత కుమారి, వల్లంకొండ అరుణకుమారి, జి. నిర్మల, ఐఇడి ఉపాధ్యాయురాలు రేగళ్ల పుల్లారాణి, పద్మ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాపై అవగాహన

**భద్రాచల టౌన్, ప్రభాతవార్త:** మండలంలోని రైతులు తమ పశువులకు గాలికుంటు టీకా తప్పని సరిగా వేయిం చాలని జిల్లా పశువైధ్యాధికారి మామిళ్ల వెంకటే శ్వర్లు అన్నారు. భద్రాచలం మండలంలోని శాంతినగర్ కాలనీ 8వ విడత టీకా కార్యక్రమం లో పాల్గొని, మాట్లాడా రు. రైతులు నల్ల, తెల్ల జాతి పశువులకు ఈ టీకాలు వేయించాలని సూచించారు. స్థానిక పశువైద్యాధికారులు గ్రామాల్లోకి వస్తున్నారని ఆ సమయంలో పశు వులను పాకలోనే ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోడు పశువైద్యాధికారి డాక్టర్ ఎం. రవీంద్రనాథ్ ఠాగూర్ , సిబ్బంది వెంకట రమణమ, , రైతులు



పాల్గొన్నారు.

# భద్రాచలం పర్ణశాల పుణ్యక్షేత్రాల్లో కమర్షియల్ గ్యాస్ కొరతను తీర్చాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రాలైన భద్రాచలం పర్ణశాలలో కమర్షియల్ గ్యాస్ కొరత లేకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరమాచినేని వినీల్ మంగళవారం ఒక ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వేలాదిమంది భక్తులు అనేక ప్రాంతాల నుండి భద్రాచలం పర్ణశాల పుణ్యక్షేత్రాలకు వస్తారని కమర్షియల్ గ్యాస్ కొరతవల్ల హోటళ్లపై ఆ ప్రభావం ఉండి భక్తులు అనేక ఇబ్బందులు పడతారని అధికార యంత్రాంగం దీనిపై చర్యలు చేపట్టి కమర్షియల్ గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి..

**బోనకల్, ప్రభాతవార్:** డ్రగ్స్ వ్యసనాన్ని పూర్తిగా నిర్మూలించి,




యువతను సక్రమ దారిలో నడిపించేందుకు ఖమ్మం జిల్లా ఇన్స్పెక్టర్ విజయ్ రామ్ కుమార్. తాసిల్దార్ ఎం రమాదేవి. ఎంపీడీవో ఆర్ రమాదేవి. పి వెంకన్న. గ్రామపంచాయతీ కృషి చేస్తోందని ఉప సర్పంచ్ బానోతు కొండ తెలిపారు. సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. గ్రామాలలో డ్రగ్స్ వినియోగం పెరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా యువతలో చైతన్యం కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ర్యాలీలు చేపడుతున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, మద్యపానం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో గ్రామ ప్రజలు, యువత, పోలీసు శాఖ కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఉప సర్పంచ్ బానోతు కొండ తెలిపారు.

# జీయర్ మఠంలో గరుధ ధ్వజపట ఆవిష్కరణ

**- పాల్గొన్న రామాను జీయర్స్వామి**

**- నేడు రామాలయంలో ధ్వజారోహణం**

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక జీయర్ మఠంలో గరుడ ధ్వజ పట లేఖనం, ఆవిష్కరన, గరుడ ధ్వజాధివాసం నిర్వహించారు. ఈ కార్యక్రమం త్రిదండి రామానుజ జీయర్స్వామి పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అమరవాది విజయరాఘవన్ వైదిక బృందం నిర్వహించారు. కాగా నేడు రామాలయంలో ధ్వజారో హణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముందుగా అగ్ని ప్రతిష్ట నిర్వహించి ధ్వజారో హణం అనంతరం సంతానార్థుల కోసం గరుధ ప్రసాదాన్ని వైదిక సిబ్బంది అందజేయనున్నారు. అలాగే బేరీ తాడనం, దేవతాహ్వానం, బలి సమః ర్పణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఏఈవో శ్రావణ్ కుమార్, ఆలయ పర్యవేక్షలు లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

